జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 29, జులై 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## ఒలింపిక్స్‌లో భారత్ బోణీ

- షూటింగ్‌లో కాంస్యం సాధించిన మను బాకర్



**పారిస్:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ బోణీ కొట్టింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల సింగిల్స్ విభాగంలో మను భాకర్ కాంస్య పతకం సాధించింది. 221.7 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచిన మను భాకర్. తొలి రెండు స్థానాల్లో సౌత్ కొరియా అథ్లీట్లు నిలిచారు. హరియాణాకు చెందిన మను భాకర్ 2002లో జన్మించారు. ఆమె 2018 ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ వరల్డ్ కప్‌లో భారతదేశం తరఫున ఆడి రెండు బంగారు పతకాలు సాధించారు. 2018 కామన్వెల్త్ గేమ్స్‌లో మహిళల 10 మీటర్ ఎయిర్ పిస్టల్ షూటింగ్ విభాగంలో స్వర్ణం సాధించారు. అప్పటికి ఆమె వయసు కేవలం 16 ఏళ్లు మాత్రమే. 2020లో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన అర్జున అవార్డుతో మను బాకర్‌ను సత్కరించింది.

# ‘రెడ్డి’గారి.. ‘కమ్మ’టి ప్రవచనం

- కమ్మవారికే కీలక పదవులిస్తున్నారట
- టీటీడీ అడిషనల్ ఈఓ పోస్టు కమ్మవారికిచ్చారట
- విజయసాయిరెడ్డి ‘కులో’పాఖ్యానం
- జగన్ జమానా మొత్తం ‘రెడ్డి’ కార్పెట్టేకదా తాతయ్య?
- ముందు మీ అ‘శాంతి’ సంగతి చూడండి
- వైవి, భూమన, ధర్మారెడ్డి, జవహర్‌రెడ్డి దళితులా?
- పార్టీ సమన్వయకర్తలంతా రెడ్లేకదా దొరా?
- ఎన్నికల ముందు 32 మంది కమ్మ డీఎస్పీలకు ప్రమోషన్లంటూ గత్తర
- తర్వాత అసెంబ్లీలో అలాంటిదేమీ లేదన్న సుచరిత
- విజయసాయి కులోపాఖ్యానం వెనుక మతలబేమిటి?
- జగన్ వ్యూహాన్ని విజయసాయి ముందే హెచ్చరిస్తున్నారా?
- కులప్రభావంలో పడవద్దని సంకేతాలిస్తున్నారా?
- సోషల్‌మీడియాలో విమర్శలవానలో తడిసిముద్దవుతున్న విజయసాయి రెడ్డి





పెన్ ‘కౌంటర్’

(మార్తి సుబ్రహ్మణ్యం)

దయ్యాలు వేదాలు వల్లిస్తున్నాయన్న సామెత విన్నాం. ఇప్పుడు అదే దయ్యాలు ఉపనిషత్తులు, ఇతిహాసాలు కూడా చెబుతున్నాయంటే నమ్ముతారా? చెబుతున్నాయి. నమ్మి తీరాలి మరి! కుల పక్షపాతం గురించి వైసీపీ నేతలు మాట్లాడటమే రోత. కులాభిమానం గురించి.. వైకాపా నేత వేణుంబాక విజయసాయిరెడ్డి మాట్లాడటం కూడా, అంతే రోతగా ఉందన్నది సోషల్‌మీడియాలో తమ్ముళ్ల వ్యంగ్యాస్త్రం. పార్టీ స్కోరు పదకొండుకు పడిపోయినా, ఇంకా వైసీపీకి సిగ్గు రాకపోగా.. సిగ్గుమాలిన విమర్శలతో ఇంకా దిగజారుతున్నారన్నది సొంతపార్టీ అభిమానుల ఆవేదన.

టీటీడీ అడిషనల్ జేఈఓగా వెంకయ్య చౌదరిని నియమించడంపై విజయసాయిరెడ్డి బాగా ఫీలయ్యారట. అది ఆయన హృదయాన్ని బాగా గాయపరిచిందట. అసలు కులపచ్చపాతం తెలియని రెడ్డిగారు దానితో ఉడుక్కుని.. కమ్మ వారికే అన్ని కీలకపోస్టులూ ఇస్తున్నారని ఎక్స్‌లో ట్వీటారు. టీడీపీ అధికారంలోకి మిగతా.. 2లో





## విశాఖపోర్టుకు బ్రెజిల్ నుంచి వచ్చిన
# డ్రగ్స్ కేసుపై విచారణ చేపట్టాలి

- సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ రూ.25 వేల కోట్ల డ్రగ్స్‌ను దిగుమతి చేసుకున్నట్లు ఆరోపణలు
- ఈ సంస్థ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలి బంధువులు, టీడీపీ నేతల సన్నిహితులదే అన్న ఆరోపణలూ వచ్చాయి
- ఈ వ్యవహారంపై ఒకవైపు అధికారులు విచారణ చేపట్టడంతో పాటు ఉత్తరాంధ్రాకు చెందిన ఎంపీలు పార్లమెంటులో ప్రస్తావించాలి: మాజీ మంత్రి బొత్స డిమాండ్.
- విచారణలో ఆ ఆరోపణలు వాస్తవం కాకపోతే విశాఖపట్నం క్లీన్ ఇమేజ్ నిలబడుతుంది
- చిత్తశుద్ధి ఉంటే గతంలో నియమించిన సిట్ దర్యాప్తును మరలా కొనసాగించాలి
- విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



**విశాఖపట్నం, మహానాడు:** ఎన్నికల సమయంలో విశాఖపోర్టుకు అక్రమంగా బ్రెజిల్ నుంచి వచ్చిన మాదకద్రవ్యాలతో కూడిన కంటెయినర్ కేసు ఏమైందో ప్రభుత్వం విచారణ చేపట్టాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. సుమారు 25 కిలోల చొప్పున వేయి బ్యాగులను కంటెయినర్లో మాదకద్రవ్యాలతో కూడి సరుకు విశాఖ పోర్టుకు రాగా... కేంద్ర దర్యాప్తుసంస్థ సీబీఐతో పాటు ఇంటర్‌పోల్ పట్టుకున్న విషయాన్ని బొత్స గుర్తుచేశారు.

గతంలో మేం అధికారంలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వమే చేసిందని.... ఆరోపణలు కూడా చేశారని, అధికార పక్షంతో పాటు విపక్షంలో ఉన్నవారు కూడా వీటిపై పరస్పర ఆరోపణలు చేసుకున్నారన్నారు. ఈ వ్యవహారంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలి బంధువులకు చెందిన సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ దిగుమతి చేసుకున్నారన్న ఆరోపణలు వచ్చిన విషయాన్ని బొత్స గుర్తుచేశారు.

ఈ మొత్తం వ్యవహారంపై మిగతా.. 2లో

## రేవంత్ గారూ.. లా ఆర్డరులో ఉందా?



- అసెంబ్లీలో అడిగిన మరుసటి రోజే రెండు హత్యలా?
- ఇలాగైతే పెట్టుబడులు ఎలా వస్తాయి?
- ఎక్స్‌లో రేవంత్ సర్కారుపై మాజీ మంత్రి హరీష్ ఫైర్

**హైదరాబాద్,మహానాడు:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయి. 8 నెలల్లో 500 హత్యలు జరిగాయని నేను అసెంబ్లీలో మిగతా.. 2లో

## ఎన్టీపీసీ పవర్ తెలంగాణకు అక్కర్లేదా?



- ఎన్నిసార్లు లేఖలు రాసినా పట్టించుకోని తెలంగాణ సర్కారు
- రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- రామగుండంలో ప్రతిపాదిత మరో 2400 మెగావాట్ల పవర్ ప్లాంట్ల పీపీఏపై అలసత్వం
- ఈ ప్రాజెక్టు విద్యుత్ వేరే రాష్ట్రాలకు పోతే.. తెలంగాణకు తీవ్ర నష్టం
- సర్కారు అలసత్వానికి.. ప్రజలెందుకు నష్టపోవాలి?
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి

2లో

## ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి: ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ,మహానాడు:** త్వరలోనే ఆగస్టు 15 రానున్న నేపథ్యంలో దీని గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత ఏడాది మాదిరిగానే ఈ సంవత్సవరం ఆగస్టు 15 కూడా ఘనంగా నిర్వహించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగ పేరుతో ఈసారి ఆగస్టు 15న కూడా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు.

# జైపాల్‌రెడ్డితోనే తెలంగాణ వచ్చింది

- జైపాల్ రెడ్డి సూచన మేరకే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు
- కానీ ఆ తర్వాత ఆశించిన ఫలితాలు రాలేదు
- ఇచ్చిన మాట ప్రకారం జూలైలోనే రూ.లక్ష వరకు రైతు రుణమాఫీ చేశాం
- ఆగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తిచేసి తీరుతాం
- స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సమాయత్తం కండి
- కల్వకుర్తి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కల్వకుర్తి,** ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అన్నట్టు నేను నల్లమల బిడ్డనే. మీ సోదరుడినే. జైపాల్ రెడ్డి అధికారంలో ఉన్నా లేకున్నా... చివరిశ్వాస వరకు ప్రజా జీవితంలో కొనసాగారు. నమ్మిన సిద్ధాంతం ప్రకారం ఆయన రాజకీయాలు చేశారు. పదవులకే గౌరవం తెచ్చేలా జైపాల్ రెడ్డి వ్యవహరించారు. మిగతా.. 2లో



నాగర్ కర్నూల్ జిల్లా కొట్ర చౌరస్తాలో కేంద్ర మాజీమంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# హిందువులేమైనా బిచ్చగాళ్లనుకుంటున్నరా?

- కొడంగల్ వాళ్ల అయ్య జాగీరా? పంచుకోవడానికి?
- రంజాన్‌కు కోట్ల నిధులిస్తూ... బోనాల ఉత్సవాలకు నిధులెందుకివ్వరు?
- పాతబస్తీలో 24 దేవాలయాలకు రూ. 5 లక్షల బిచ్చమేస్తరా?
- భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మార్చి తీరుతాం
- తబ్లిగీ జామేతకు రూ.2.4 కోట్ల నిధులివ్వడం సిగ్గు చేటు
- మజ్లిస్ పార్టీ గోడమీద పిల్లిలాంటి పార్టీ
- అక్బరుద్దీన్ ఒవైసీకి డిప్యూటీ సీఎం పదవి ఆఫర్ రెండు పార్టీల అవకాశవాదానికి పరాకాష్ట
- కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల జాగీరా?
- దమ్ముంటే కొడంగల్ పోటీ చేయాలి
- అక్బరుద్దీన్‌కు డిపాజిట్ రాకుండా చేస్తాం
- మజ్లిస్‌ను నామరూపాల్లేకుండా చేస్తాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- పాతబస్తీ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి సంజయ్
- గౌలిపురాలో ‘మన్ కీ బాత్’ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించిన సంజయ్
- అనంతరం పాతబస్తీలోని వివిధ ఆలయాల సందర్శనతో బిజీబిజీగా గడుపుతున్న బండి సంజయ్



**హైదరాబాద్,** “రంజాన్ పండుగకు రూ.33 కోట్లు కేటాయిస్తరు. తబ్లిగీ జామాతే సంస్థకు రూ.2.4 కోట్లు ఇస్తరు. బోనాల పండుగ సందర్భంగా పాతబస్తీలోని దేవాలయాలకు రూ.5 లక్షలిస్తరా? హిందువులేమైనా బిచ్చగాళ్లనుకుంటున్నరా? మీ దగ్గర బిచ్చమెత్తుకోవాల్నా?” అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

బీజేపీ అధికారంలోకి రాగానే గల్లీగల్లీలో అధికారికంగా బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. పాతబస్తీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మారుస్తామని ఉద్ఘాటించారు.

బోనాల పండుగ సందర్భంగా పాతబస్తీలోని వివిధ ఆలయాల సందర్శనలో బిజీబిజీగా ఉన్న బండి సంజయ్ తొలుత భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ‘గౌలిపురా’లో ప్రధానమంత్రి ‘మన్ కీ బాత్’ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు.

అంతకుముందు భాగ్యలక్ష్మి ఆలయ సమీపంలో మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే....తెలంగాణ అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు... తెలంగాణ ఆడబిడ్డలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు...ఇయాళ భాగ్యనగర్ ఆషాడ మాసం సందర్భంగా గల్లీగల్లీలో ప్రారంభమైన బోనాల జాతర రాష్ట్రవ్యాప్తంగా భక్తియుత ధార్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించుకుంటున్నాం. అన్ని కుటుంబాలు కలిసి సామూహికంగా ఆ తల్లికి బోనం సమర్పించుకుంటున్నాం. బోనం అంటే మిగతా.. 2లో



శ్రీవారి సేవలో దొంగలకే దొంగలు

3లో



వాస్తు అద్భుతాలకు తెలంగాణ నిలయం

3లో



ఇంధన సామర్థ్య రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలు

4లో



తమ్ముళ్లు బజ్జున్నారా?

5లో

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 29, జులై 2024

# విశాఖపోర్టుకు బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్స్ కేసుపై విచారణ చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఒకవైపు అధికారులు విచారణ చేపట్టడంతో పాటు పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఉత్తరాంధ్రాకు చెందిన ఎంపీలు దీనిపై పార్లమెంట్‌లో ప్రశ్నించాలని ఆయన డిమాండ్ చేసారు. రూ.25వేల కోట్లకు సంబంధించిన వ్యవహారంపై వాస్తవాలు ఏమిటి? ఇందులో ఎవరిపాత్ర ఉంది? నిందితులను ఎందుకు ఉపేక్షిస్తున్నారో తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవేళ విచారణలో ఆ ఆరోపణలు వాస్తవం కాకపోతే విశాఖపట్నం క్లీన్ ఇమేజ్ నిలబడుతుందన్నారు.

దేశంలో ఎక్కువగా డ్రగ్స్ దిగుమతి అయిన చరిత్ర గుజరాత్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఉన్న పోర్టులకు ఉంద తప్ప.. ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగలేదన్నారు. దీన్ని రాజకీయ కోణంలో చూడరాదన్నారు. విశాఖలో తొలిసారి ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు... అధికార పార్టీకి చిత్తశుద్ధి ఉంటే స్థానికనాయకత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని, పార్లమంటు సభ్యులైతే పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తి విచారణకు డిమాండ్ చేయాలని సూచించారు.

ఈ విషయంలో ఏ పార్టీ మీద బురదజల్లడం లేదని... నిజంగా ఇక్కడి ప్రజాప్రతినిధులు విశాఖపట్నంతో పాటు రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా మాదకద్రవ్యాల దిగుమతిపై సమగ్రమైన విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

మరోవైపు ఎన్నికలు అయిన దగ్గర నుంచి భూఆక్రమణలు జరిగాయని కొందరు, మరికొందరైతే దసపల్లా భూముల గురించి దోపిడీకి గురయ్యాయంటూ వార్తలు వచ్చిన విషయాన్ని బొత్స ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన విశాఖపట్నంలో గతంలో హుద్‌హుద్ తుఫాను తర్వాత వచ్చిన భూకుంభకోణాన్ని ప్రస్తావించారు.

హుధ్‌హుధ్ తుఫాను వచ్చిన తర్వాత ఆ రోజు ఉన్న అధికార తెలుగుదేశం పార్టీలో ఉన్నవారే భూ కుంభకోణంపై పరస్పర ఆరోపణలు చేసుకోగా.. అప్పటి టీడీపీ ప్రభుత్వం దానిపై సిట్ ఏర్పాటు చేసి ఏడాది పాటు దర్యాప్తు చేశారన్నారు.

ఆ తర్వాత అనేకరకాల పరిణామాలు చోటుచేసుకుని.. దర్యాప్తునకు సంబంధించిన టెర్మ్స్ ఆఫ్ కండిషన్స్ మార్పు చేసి 2004 నుంచి కూడా విశాఖపట్నం ప్రాంతంలో జరిగిన భూ ఆక్రమణలు గురించి కూడా దర్యాప్తు చేయాలని నిర్ణయించారని తెలిపారు. అంటే 2004 నుంచి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో మంత్రులుగా మేం ఉన్న నేపథ్యంలో ఆ అంశాన్ని కూడా తెరపైకి తెచ్చారన్నారు.

అయితే ఇప్పుడు విశాఖలో భూఆక్రమణలు అంశం మరలా తెరపైకివచ్చిన నేపథ్యంలో.. నిజంగా చిత్తశుద్ధి ఉంటే గతంలో నియమించిన సిట్ దర్యాప్తును మరలా కొనసాగించాలన్నారు. అలా చేస్తే ఎవరు తప్పు చేశారో తేలిపోతుందని.. అప్పుడే ఉత్తరాంధ్రా ప్రజలకు దొర ఎవరో, దొంగెవరో తెలుస్తుందని బొత్స స్పష్టం చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం దేనిమీదైనా విచారణ చేసుకోవచ్చున్నారు. అప్పుడు ఈ సందిగ్ధతకు తావులేకుండా తప్పుచేసినవాళ్లెవరో తేలి పోతుందన్నారు. ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది కాబట్టి... విచారణకు ఆదేశించుకోవచ్చన్నారు. తప్పుచేసినవారు దానికి తగిన ప్రతిఫలం అనుభవిస్తారని, లేని పక్షంలో ఒకవేళ తప్పుడు అభియోగాలైతే కోర్టుల్లో తేల్చుకుంటారని స్పష్టం చేశారు. అలా కాకుండా పదే పదే మీడియా ముందుకు వచ్చి భూముల కుంభకోణం జరిగిందని ఆరోపణలు చేయడం ద్వారా ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదన్నారు.

# హిందువులేమైనా బిచ్చగాళ్లనుకుంటున్నరా?

(మొదటిపేజీ తరువాయి..)

అమ్మవారికి ఇష్టంగా సమర్పించే నైవేద్యం. నైవేద్యం సమర్పిస్తే కష్టాలు తీరుతాయని నమ్మకం.

1908లో మూసీ నది వరదలతో హైదరాబాద్ మొత్తం అతలాకుతలమైతే... ఇట్లనే అమ్మవారికి మొక్కుకుంటే తగ్గిపోయింది. అప్పటి నుండి లాల్ దర్వాజా అమ్మవారికి బోనాల ఉత్సవాలను జరపడం ఆనవాయితిగా మారింది. భాగ్యనగరాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ ఎల్లవేళలా రక్షిస్తున్న మన భాగ్యలక్ష్మీసహా అమ్మవార్లందరినీ దర్శించుకునేందుకు ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది.

1869లో హైదరాబాద్‌లో ప్లేగ్ వ్యాధితో జనం పిట్టల్లా రాలిపోతుంటే.. ఈ వ్యాధి తగ్గితే అమ్మవారికి గుడి కట్టించి బోనాలు జరుపుతామని అప్పటి జవాన్లు, ప్రజలు మొక్కుకున్నారు. అమ్మవారి దయతో ఆ వ్యాధి తగ్గిపోవడంతో సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి గుడి కట్టించి ఘనంగా బోనాల ఉత్సవాలు జరుపుకుంటున్నం. ఈ పండుగకు ఓ సైంటిఫిక్ రీజన్ కూడా ఉంది. ఈ వానా కాలంలో అనేక రోగాలు పుట్టుకొస్తయ్. బోనం చుట్టూ పసుపు పూస్తం. వేపాకులు కడ్తం. దీనివల్ల బ్యాక్టీరియా, వైరస్ లు నాశనమై మన ఆరోగ్యం పైలంగా ఉంటదని నమ్ముతం.

నేను ఇయాళ ఇటొస్తుంటే ఓ పెద్దాయన నాతో ఏమన్నడంటే....నాకు పాతబస్తీని చూస్తే గుబులు పట్టుకుంది. యాకత్ పురా కోమటివాడ, చందులాల్ బారాదరి, చావునిసహా పాతబస్తీలో చాలా ప్రాంతాల్లో ఇప్పుడు బోనాలు జరుపుకునేందుకు పరిస్థితి లేదని బాధపడ్డడు. ఇతర ప్రాంతాల్లో బోనాల పండుగకు హాజరయ్యే దుస్థితి ఏర్పడిందని వాపోయాడు.

రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. పాతబస్తీలోనే కదా... గల్లీగల్లీలో, బస్తీబస్తీలో అధికారికంగా ప్రతి ఏటా బోనాల పండుగ జరుపుకునే అవకాశం రావాలంటే అన్ని వర్గాలను సమానంగా చూసే బీజేపీ ప్రభుత్వం రావాలి. అది కచ్చితంగా వచ్చి తీరుతుంది. దురదృష్టమేమిటంటే..... ప్రభుత్వాలు మారినా వివక్ష, సంతుష్టీకరణ విధానాలు మాత్రం మారడం లేదు.. పాతబస్తీలో బోనాల పండుగ నిర్వహణ కోసం 24 దేవాలయాలతో కమిటీ ఉంటే రూ.5 లక్షలు మాత్రమే ఇవ్వడం దారుణం. బిచ్చమెత్తుకునే దుస్థితి ఏర్పడింది. బోనాల పండుగకు వచ్చి పేపర్లకు ఫోజులిచ్చి గొప్పలు చెప్పుకోవడం కాదు... బోనాల పండుగకు ఎన్ని నిధులు కేటాయించినమని ఆత్మవిమర్శ చేసుకోవాలి.

రంజాన్ పండుగకు రూ.33 కోట్లు ఇస్తున్నట్లు బడ్జెట్ లో ప్రతిపాదించారు.. మేమైనా వద్దన్నమా? ఇంకా రూ.10 కోట్లు ఇచ్చుకోండి. కానీ హిందూ పండుగలకు ఎందుకివ్వరు? బోనాలు, గణేష్ ఉత్సవాలతోపాటు నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటాం కదా... ఎందుకు నిధులివ్వరు? భాగ్యలక్ష్మీ అమ్మవారి ఉత్సవాలకు ఎందుకు నిధులివ్వరు? బీజేపీ అధికారంలోకి వస్తే భాగ్యలక్ష్మీ ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మార్చి తీరుతాం.

తబ్లిగీ జమాతే వంటి నిషేధిత సంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వం 2 కోట్ల 4 లక్షలిచ్చిందంటే ఏమనాలి? ఇదేనా సెక్యూలరిజ మంటే... ఇదేదో దేశానికి సేవ చేసినట్లు బడ్జెట్ లో ప్రస్తావించిర్రు...సిగ్గుండాలే.. హిందువులంత పనికిరాకుండా పోయారా? ఇంత స్థాయికి దిగజారాలా? ఇట్లనే వ్యవహరించిన గత పాలకుల పరిస్థితి ఏమైందో అర్థం చేసుకోవాలి.

నేను వాస్తవాలు మాట్లాడితే మతతత్వవాది అంటారా? అయినా సరే.. బరాబర్ మాట్లాడతా. నేనేమీ మతానికి వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. సనాతన ధర్మాన్ని కించపరిస్తే మాట్లాడి తీరుతా. హిందువులను బిచ్చగాళ్లగా చూడొద్దు. ఇకనైనా అన్ని వర్గాలను సమానంగా చూడాలని కోరుతున్నా.

గతంలో మజ్లిస్ నేత కేసీఆర్ ను అంకుల్ అనే వాడు... ఇప్పుడు రేవంత్ రెడ్డిని అన్న అని సంబోధిస్తున్నడు. అన్నదమ్ముల సంబంధం మొదలైందేమో... మజ్లిస్ నేతలు గోడమీద పిల్లులు. ఎవరు అధికారంలో ఉంటే వాళ్ల పంచన చేరడం వాళ్లకు అలవాటే. మొన్నటిదాకా కాంగ్రెస్ ను తిట్టి బీఆర్ఎస్ గడీలకు పోయిర్రు. ఇప్పుడు బీఆర్ఎస్ ను తిట్టి కాంగ్రెస్ పంచన చేరతరు. ఎందుకంటే వాళ్లు చేసే వ్యాపారాలు బాగుండాలే. ఓల్డ్ సిటీలో ట్యాక్స్‌లు, బిల్లులు కట్టొద్దనే భావన వాళ్లది...అట్లాంటోళ్లకు మద్దతిస్తరా? సిగ్గుచేటు. కొడంగల్ వాళ్ల అయ్య జాగీరా? పంచుకోవడానికి... కొడంగల్ లో పోటీ చేస్తే డిపాజిట్ రాకుండా చేస్తాం.. ఒక్కో కాషాయ కార్యకర్త, ఒక్కో యువకుడు ఇంటికి ఇంఛార్జీగా ఉంటూ ఆ రెండు పార్టీల అడ్రస్ గల్లంతు చేస్తం. 15 నిమిషాలు సమయమిస్తే హిందువులను నరికి చంపుతానన్న వ్యక్తిని డిప్యూటీ సీఎం పదవిస్తానని చెప్పడం సిగ్గు చేటు.

# ఎన్టీపీసీ పవర్ తెలంగాణకు అక్కర్లేదా?

న్యూఢిల్లీ,మహానాడు:

తెలంగాణలో విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా.. రాష్ట్రప్రజలకు వీలైనంత ఎక్కువ విద్యుత్‌ను అందుబాటులో ఉంచాలనుకున్న కేంద్ర ప్రయత్నాలకు.. రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదు.

దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా.. ఉత్పత్తి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా.. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా రామ గుండంలో సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటుచేసి 4వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టే ప్రాజెక్టునకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఆమోదముద్ర వేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. మొదటి విడతగా 800 మెగావాట్ల సామర్థ్యం గల 2 పవర్ ప్లాంట్లను ఎన్టీపీసీ ఆధ్వర్యంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది. రూ.10,598.98 కోట్లతో చేపట్టిన ఈ రెండు పవర్ ప్రాజెక్టుల్లో.. మొదటి 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌ను 3 అక్టోబర్ 2023నాడు, రెండో 800 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్‌ను 4 మార్చ్ 2024నాడు ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ఈ 1600 మెగావాట్ల ప్రాజెక్ట్‌లో 85% విద్యుత్ ను తెలంగాణ అవసరాలకే వినియోగిస్తున్నారు.

ఈ 4వేల మెగావాట్ల ప్రాజెక్టులో మిగిలిన 2400 మెగావాట్ల ప్రాజెక్టును కూడా వీలైనంత త్వరగా ప్రారంభించుకుని.. రాష్ట్రంలో విద్యుత్ భద్రత కల్పించాలని కేంద్రం భావిస్తోంది. ఇందుకు గానూ ఎన్టీపీసీ తో.. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ కొనుగోలు ఒప్పందం ( పీపీఏ) చేసుకోవాల్సి ఉంటుంది. దీని తర్వాతే ప్లాంట్ల ఏర్పాటుకు, తగినంత బొగ్గు అందుబాటులో ఉంచుకోవడం మొదలైన అంశాలపై ఎన్టీపీసీ పని ప్రారంభిస్తుంది.

ఒకవైపు, దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో.. STPP-II ప్రాజెక్టును కూడా వీలైనంత త్వరగా పూర్తిచేసి విద్యుదుత్పత్తి పెంచాలనేది కేంద్ర ప్రభుత్వం ఆలోచన. దీనికి అనుగుణంగానే.. పీపీఏ విషయంలో త్వరగా స్పందించి సహకరించాలని.. రాష్ట్ర ప్రభుత్వానికి 4సార్లు లేఖలు రాసినా స్పందన రాలేదు. 5 అక్టోబర్, 2023 నాడు, 9 జనవరి, 2024 నాడు, 29 జనవరి, 2024 నాడు.. ఆ తర్వాత మొన్న 29 ఏప్రిల్, 2024 నాడు లేఖలు రాస్తే.. వీటికి TSTRANSCO నుంచి సమాధానం లభించలేదు.

ఇన్నిసార్లు లేఖలు రాసినా.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించని పక్షంలో.. దీన్ని రాష్ట్ర ప్రభుత్వానికి రామగుండంలో కేంద్రం నిర్మించనున్న STPP-II ప్రాజెక్టునుంచి విద్యుత్ కొనుగోలు చేసే ఆసక్తి లేదన్నట్లుగానే భావించాల్సి వస్తుందని ఎన్టీపీసీ లేఖలో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వానికి ఆసక్తి లేని పక్షంలో.. దీన్ని దక్షిణాదిలోని ఇతర రాష్ట్రాలకు విక్రయించేందుకు అనుమతి ఉంటుందన్నది ఎన్టీపీసీ రాసిన లేఖల సారాంశం.

30 మే 2024 నాడు దేశవ్యాప్తంగా 250 గిగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. మార్చి 2024లో తెలంగాణలో గరిష్ఠంగా (పీక్ పవర్ డిమాండ్) 15.6 గిగావాట్ల డిమాండ్ ఎదురైంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనాల ప్రకారం.. 2030 నాటికి తెలంగాణలో పీక్ పవర్ డిమాండ్ ఇప్పుడున్న దానికి రెట్టింపు కానుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని.. పెరుగుతున్న పరిశ్రమలు, గృహ అవసరాలకు నిరంతరాయంగా విద్యుత్ ను అందించేం దుకు.. రెండోదశ ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ (2400 మెగావాట్లు)ను వీలైనంత త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావడం అత్యంత అవసరముంది.తెలంగాణలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌పై తొలి హక్కు తెలంగాణ ప్రజలదే. కేంద్రం అన్నిరకాలుగా సహక రిస్తున్నా.. దీన్ని అందుకో వడంలో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమవుతోందనేది మరోసారి నిరూపితమైంది.

# జైపాల్‌రెడ్డితోనే తెలంగాణ వచ్చింది

(మొదటిపేజీ తరువాయి..)


రాజకీయాల్లో విలువలకు ప్రాధాన్యతనిచ్చిన వ్యక్తి జైపాల్ రెడ్డి.

ఆనాడు రాష్ట్రానికిముఖ్యమంత్రి అభ్యర్థిగా జైపాల్ రెడ్డిని ప్రకటించి ఉంటే.. 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండేది. జైపాల్ రెడ్డి సూచన మేరకే ఆనాడు తలుపులు మూసి, లైవ్ కట్ చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారు. కానీ ఆ తర్వాత ఆశించిన ఫలితాలు రాలేదు. కల్వకుర్తి నుంచి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం చేజారిందని ఆనాడు జైపాల్ రెడ్డి బాధ పడ్డారు.

కాంగ్రెస్ మాట ఇస్తే చేసి తీరుతుంది.కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం. ఆర్ అండ్ బీ రోడ్లు, గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నాం. మాడ్గుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల మెరుగుపరిచేందుకు రూ.10కోట్లు.నియోజకవర్గంలో అన్ని అన్ని గ్రామ పంచాయతీల నుంచి మండల కేంద్రాలకు రోడ్లు. కల్వకుర్తి- హైదరాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్లు అభివృద్ధి చేస్తాం. నేను చదువుకున్న కాంగ్రె పాఠశాల రూ.5కోట్లతో అభివృద్ధి చేస్తాం.ముచ్చెర్ల ప్రాంతంలో ఆగస్టు 1న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకోబోతున్నాం. 50ఎకరాల్లో రూ.100 కోట్లతో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకోబోతున్నాం.

ఆగస్టులోగా రుణమాఫీ చేసి తీరుతామని సవాల్ చేసాం. ఇచ్చిన మాట ప్రకారం జూలైలోనే రూ.లక్ష వరకు రైతు రుణమాఫీ చేశాం. జూలై 31 లోగా లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేసి తీరుతాం. ఆగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తిచేసి తీరుతాం. బీఆరెస్ నేతల్లో అధికారం కోల్పోయిన బాధ స్పష్టంగా కనిపిస్తోంది..

ప్రతిపక్షం తన బాధ్యత సరిగ్గా నిర్వహించి ఉంటే కనీసం పంచాయతీ ఎన్నికల్లోనైనా గెలిచేవారు. కానీ పంచాయతీ ఎన్నికల్లోనూ ప్రజలు వారికి అవకాశం ఇవ్వరు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సమాయత్తం కండి. కార్యకర్తలను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత




నాయకులుగా మేం తీసుకుంటాం.

**కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి రూ. 309 కోట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

కల్వకుర్తిలో 50 పడకల మెటర్నిటీ అండ్ చైల్డ్ ఆసుపత్రికి రూ.22 కోట్లు.
ఆమనగల్‌లో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కు రూ.10కోట్లు.
రూ.163 కోట్ల వ్యయంతో నాలుగు R&B రహదారుల నిర్మాణం.
కల్వకుర్తి పట్టణంలో R&B అతిథి గృహం నిర్మాణానికి రూ.5 కోట్లు, పంచాయతీ రోడ్లకు రూ.78 కోట్లు
ఐదు హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 15 కోట్లు.
మాడ్గుల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.8.3 కోట్లు
మాడ్గుల మండల కేంద్రంలోభూగర్భ డ్రైనేజీ పనులకు రూ.7.75 కోట్లు

# రేవంత్ గారూ.. లా ఆర్డరులో ఉందా?

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మర్నాడే హైదరాబాద్‌లో రెండు హత్యలు జరగడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తున్నది.

హోం మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి, రాష్ట్రంలో జరుగుతున్న నేరాలపై ఇంతవరకు పోలీసులతో సమీక్ష నిర్వహించలేదు. హత్యలు, అత్యాచారాలు యథేచ్ఛగా జరుగు తున్నా ప్రభుత్వానికి, పోలీసులకు చీమ కుట్టినట్టయినా లేదు.

ప్రజల మానప్రాణాలను రక్షించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాల్లో లా అండ్ ఆర్డర్ లేకపోవడం బాధాకరం. శాంతి భద్రతల నిర్వహణలో సీఎం, పోలీసులు పూర్తిగా విఫలయ్యారని చెప్పడానికి రోజురోజుకూ పెరుగుతున్న నేరాలే నిదర్శం. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని వెంటనే శాంతిభద్రతలను పునరుద్ధరించాలి.

గత పదేళ్లలో హైదరాబాద్ సహా ,తెలంగాణ నెలకొల్పిన శాంతి భద్రతల కారణంగా వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. ఈరోజు ఇలాంటి పరిస్థితులు చూస్తే రాష్ట్ర ప్రతిష్టతో పాటు హైదరాబాద్ ప్రతిష్ట కూడా దెబ్బతినే అవకాశం ఉంది. ఫలితంగా రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులపై ప్రభావం పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను. సంఘ విద్రోహశక్తులపై ఉక్కు పాదం మోపాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమాత్రం సరికాదు. సీఎం రాజకీయాలకు అతీతంగా స్పందించి, రాష్ట్రంలో ప్రశాంత వాతా వరణాన్ని నెలకొల్పడంపై దృష్టి సారించాలని కోరుతున్నాను.

# ‘రెడ్డి’గారి..‘కమ్మ’టి ప్రవచనం

(మొదటిపేజీ తరువాయి..)

వచ్చిన తర్వాత అన్నీ కమ్మోరికే ఇస్తున్నారన్న విషయాన్ని జనాలకు చెప్పడం ద్వారా.. అప్పటిలా మిగిలిన కులాలను, కమ్మోరికి వ్యతిరేకం చేయాలన్నదే నెల్లూరు రెడ్డి గారి కవిహృదయం. ఆ విషయం బుర్ర బుద్ధి ఉన్న ఎవరికైనా వీజీగా అర్థమవుతుంది. అయితే ఈ ట్వీట్‌ను విజయసాయి బదులు ఏ గుడివాడ నానినో, గన్నవరం వంశీతో చేయించకుండా.. రొటీన్‌కు భిన్నంగా నెల్లూరు రెడ్డి గారు ట్వీటడం వెనుక మతలబు ఏమైనా ఉందా? ఇప్పుడు ఫ్యాను పార్టీలో అదో చర్చ.

అధికార వియోగం అనుభవిస్తున్న పంఖా పార్టీకి.. టీడీపీ సర్కారుపై బురదచల్లేందుకు ఎవరెడీగా ఉండే అంశం కులం మాత్రమే. ఈ కార్డుతోనే ఫ్యాను పార్టీ అధికారంలోకి వచ్చింది. 32 మంది కమ్మ డీఎస్పీలకు ప్రమోషన్ ఇచ్చారంటూ నానా గత్తర చేసి, మిగిలిన కులాల్లో కమ్మవ్యతిరేక పుట్టించి, అధకారంలోకి వచ్చిన అనుభవాన్ని మళ్లీ ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. విజయసాయిరెడ్డి ట్వీట్ చూస్తే జగన్‌రెడ్డి భవిష్యత్తు వ్యూహమేమిటో తెలిసిపోతుంది. అంటే నియామకాల విషయంలో టీడీపీ అప్రమత్తంగా ఉండాలన్నమాట.

విచిత్రంగా జగన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత, ఆ 32 మంది కమ్మ డీఎస్పీల ప్రమోషన్లపై ఇప్పటి ఇరిగేషన్‌మంత్రి నిమ్మల రామానాయుడు అప్పుడు అసెంబ్లీలో ప్రశ్నిస్తే.. ‘అబ్బెబ్బే అలాంటిదేమీలేదు. ప్రభుత్వం అంతా శాస్త్రప్రకారమే చేసింద’ని, అప్పటి హోంమంత్రి సుచరిత నిండుసభలో సెలివిచ్చారను కోండి. అది వేరే విషయం! అంటే కమ్మోరి భుజంపై తుపాకి పెట్టి, ఎన్నికల్లో టీడీపీని పేల్చి, మిగిలిన కులాల ఓట్లు కొల్ల గొట్టారన్నమాట.

ఇప్పుడు కేంద్ర సర్వీసుల నుంచి వచ్చిన వెంకయ్యచౌదరి అనే అధికారికి టీటీడీ అడిషనల్ ఈఓ పోస్టు ఇవ్వడమేంటి? కీలక పదవులన్నీ కమ్మోరికే ఇస్తే ఎలా అన్నది నెల్లూరు రెడ్డిగారి బాధ. తన బాధ ప్రపంచం బాధ కావాలన్నది ఆయన ఆశ. కానీ ఆశ-నిరాశలకు అతీతంగా ఉండే సోషల్‌మీడియా, ఎవ రినీ ఊరకనే విడిచిపెట్టదు కదా? పైగా.. టీడీపీ సోషల్ మీడియా సైనికులు అస్సలు గమ్మున ఉండరు కదా? చిన్నప్పుడు తిన్నది కూడా కక్కించడమే సోషల్‌మీడియా ప్రాధమిక లక్షణం కదా? ఇప్పుడు విజయసాయిరెడ్డి విషయంలోనూ అదే జరిగింది. కాబట్టి వాంతులు కాకతప్పవు మరి!

కీలక పదవులన్నీ కమ్మోరికే ఇస్తే ఎలా అన్న విజయ సాయిరెడ్డి ‘కుల విలాపాన్ని’ సోషల్‌మీడియా.. సర్ఫు, డెట్టాల్‌తో శానిటైజేషన్ చేసి మరీ కడిగేస్తోంది. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో వేసిన ‘రెడ్డికార్పెట్’ను గుర్తు చేసి.. వారి పేర్లతో సహా మళ్లీ రచ్చ చేయడం ద్వారా, జగన్‌రెడ్డి జమానా నాటి ‘రెడ్డాభిషేకం’ సినిమా క్లిప్పింగును డిస్‌ప్లే చేస్తోంది. పడుకున్న వాడిని లేపి తన్నించుకోవడమంటే ఇదే మరి!

జగన్ రెడ్డి జమానాలో వైసీపీ సమన్వయకర్తలంతా రెడ్లే. జగన్‌రెడ్డికి సలహాలిచ్చేది సజ్జల రామకృష్ణారెడ్డి. ఉద్యోగులను ఎగేసేది మరో సలహాదారు చంద్రశేఖర్‌రెడ్డి. జే బ్రాండ్లు అమ్మించేది వాసుదేవరెడ్డి. ఫైబర్‌నెట్ చూసేది బె జవాడ గౌతం రెడ్డి. డిజిటల్ కార్పొరేషన్ పెత్తనం ఇంకో ఐడ్రీమ్ వాసుదేవ రెడ్డి. సీఎంఓ పెత్తనమంతా కడప ధనుంజయరెడ్డిది. గనుల శాఖపై గుత్తాధిపత్యం వెంకటరెడ్డిది. ఇక లిక్కర్ లెక్కలు చూసేది అనిల్-మిథున్‌రెడ్డి. కలెక్టర్లు, కమిషనర్లలో సింహభాగం రెడ్డిగార్లే దర్శనమిస్తారు. ఇలా ఎక్కడ చూసినా రెడ్లే కనిపించేవారు.

పోనీ ఢిల్లీలో చూస్తే లోక్‌సభలో పార్టీ నేత మిథున్‌రెడ్డి, రాజ్యసభలో విజయసాయిరెడ్డి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి. ఇంతమందికి ‘రెడ్డికార్పెట్’ వేసిన వైసీపీ.. ఇప్పుడు టీటీడీ అడిషనల్ ఈఓగా వెంకయ్యచౌదరిని నియమిస్తే.. కులం గురించి మాట్లాడమే రోత అన్నది సోషల్‌మీడియా సైనికుల కన్నెర్ర. వెంకయ్యచౌదరి ఐఆర్ఎస్ అధికారి. డిఫెన్స్ సర్వీసుకు చెందిన అధర్మారెడ్డిని ఎలా డెప్యుటేషన్‌పై జగన్‌రెడ్డి ఎలా తెచ్చుకున్నారో, అదే పద్ధతిలో వెంకయ్యచౌదరిని తెచ్చారు. మరి రెడ్డిగారిని తీసుకువస్తే లేని తప్పు, చౌదరిగారిని తీసుకువస్తే ఎలా తప్పవుతుంది చెప్మా?! ఇంకా ఈ చౌదరి గారికి.. మును పటి ధర్మారెడ్డి గారిలా, తిరుమల ప్రసాదాలతో ఢిల్లీ లైజనింగ్ ఆర్టు లేదు.

పోనీ విజయసాయిరెడ్డి చెప్పినట్లు.. టీటీడీనే తీసుకుంటే, టీటీడీ చైర్మన్లుగా పనిచేసిన వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, అడిషనల్ ఈఓగా పనిచేసిన ధర్మారెడ్డి, ఈఓగా పనిచేసిన జవహర్‌రెడ్డి.. చెన్నై శేఖర్‌రెడ్డి ఏమైనా దళితులా అన్నది సోషల్‌మీడియా వెటకారం. ‘ముందు మీ అ‘అశాంతి’ సంగతి చూసుకోండి తాతయ్య’.. జగన్ జమానా మొత్తం రెడ్డి కార్పెట్టే కదా తాతా.. మీరు కులపిచ్చి గురించి మాట్లాడితే సిగ్గుకే సిగ్గేసుంది రెడ్డి గారూ.. వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి, జవహర్‌రెడ్డి, సీఎంఓ ధనుంజరెడ్డి, సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఏమైనా మాల లేదా మాదిగ కులం వాళ్లా ఏంటి? అని ప్రశ్నాస్త్రాలు సంధిస్తున్నారు.

అయితే.. విజయసాయిరెడ్డి అంటే గిట్టని వైసీపేయుల వాదన మరోలా ఉంది. ఈ మధ్య జగన్‌రెడ్డితో కాస్తంత దూరంగా ఉంటున్న విజయసాయిరెడ్డి.. సీఎం చంద్రబాబు నాయుడుకు మేలు చేయడానికే, ఈ ట్వీట్ చేశారన్నది ఇప్పుడు ఫ్యానుపార్టీలో జరుగుతున్న ఆసక్తికరమైన చర్చ. అసలు చంద్రబాబు అప్రమత్తం చేయడమే విజయసాయిరెడ్డి ట్వీట్ సారాంశమన్నది వారి అనుమానం.

అంటే భవిష్యత్తులో.. మునుపటి లెక్క, జగన్ కమ్మోరి భుజంపై తుపాకి పెట్టి బాబుపై గురిపెడతారు కాబట్టి.. నియామకాల విషయంలో బాబు జాగ్రత్తగా ఉండాలని, హింట్ ఇవ్వడమే విజయసాయిరెడ్డి కవి హృదయమన్నది ఫ్యానుపార్టీ నేతల దౌటనుమానం. . ఆ ప్రకారంగా టీడీపీలో సొంత పార్టీ నేతలు చేయని సాహసాన్ని, పరాయిపార్టీ రెడ్డిగారు చేశారన్న మాట.

పోనీలే.. అదీ మంచిదేగా! గతంలో మాదిరిగా పొలిట్ బ్యూరో, సీనియర్ల ఏకాభిప్రాయ సేకరణ సంప్రదాయానికి తెరదించి.. కొత్తగా జగన్ దారి పడుతున్న తెలుగదేశాధినేతకు, ఇదో హెచ్చరిక సందేశమన్నమాట!! చెడు చెవిలో చెప్పి, మంచి మందిలో చెప్పాలన్న సూత్రానికి ఇది కొంచెం భిన్నం. అంతే!!!

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 29, జులై 2024

# శ్రీవారి సేవలో దొంగలకే దొంగలు

- శ్రీవారి సొమ్మును దొంగిలించిన దొంగతో అధికారులు, పోలీసుల కుమ్మక్కు
- దొంగిలించిన సొమ్ము దేవుడికే విరాళమిచ్చారట
- మిగిలిన సొమ్ము కొట్టేసిన పోలీసులు
- శాసనమండలి సాక్షిగా.. దేవదాయ శాఖ మంత్రి ప్రకటనతో
- వెంకన్న కొలువులో వెలుగు చూసిన "ఆధర్మం"
- అప్పట్లో వెలుగులోకి తెచ్చిన మీడియా ప్రతినిధులపై టిటిడి అక్రమ కేసులు

(కోలా లక్ష్మీపతి)

గత ఐదేళ్ల వైసిపి పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక సంస్థ లో జరిగిన అక్రమాలు, అధర్మాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. అక్రమార్కుల పాపం పండిపోవడంతో సాక్షాత్తు తిరుమల వెంకన్న ఈ అక్రమాలను ఇలా వెలుగులోకి తెస్తున్నారని భావిస్తున్నారు.

తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు ఎంతో భక్తితో వేసిన కోట్లాది రూపాయల విదేశీ కరెన్సీ నోట్ల కానుకలు దొంగతనానికి గురై వాటిని ఆస్తుల రూపంలో కూడబెట్టుకున్న ఒక నేరస్తుడి నుండి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు.. అందుకు విరుద్ధంగా ఆ దొంగతోనే కుమ్మక్కై సంస్థ పరువు పోతుందనే సాకుతో అతని ఆస్తులను టీటీడీకి విరాళంగా కొంత ఇప్పించి, మరికొంత దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్న విధంగా అప్పట్లో ఈవో గా పని చేసిన ఆధర్మాధికారి, ఎస్పీ స్థాయిలో పనిచేసిన పోలీస్ అధికారి, సీఐ స్థాయి పోలీస్ అధికారులు కొన్ని ఆస్తులను నేరస్తుడి నుండి తమకు మళ్ళించుకోవడం చూస్తుంటే ..ఇలాంటి క్రిమినల్స్ ను ఏమనాలో...?తిరుమలేశుడు ఇంతకాలం ఎందుకు కళ్ళు మూసుకుని ఉన్నాడో కూడా అర్థం కావడం లేదు.

శాసనమండలి లో సాక్షాత్తు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిన్నటి రోజున ఈ అంశంపై సభలో వివరణ ఇస్తూ, సంఘటనలోని పూర్వపరాలను విచారించి, తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు వేసిన విదేశీ కరెన్సీ నోట్లు కానుకలు పరకామణిలో లెక్కింపు కార్యక్రమంలో దొంగతనానికి పాల్పడిన పెద్ద జీయర్ మఠానికి సంబంధించిన రవికుమార్ అనే వ్యక్తి పైన, ఈ సంఘటనను పక్కదారి పట్టించిన అప్పటి ఈవో అధర్మారెడ్డి పైన, అప్పటి ఎస్పీ, సిఐలపైన, అవినీతికి అక్రమాలకు పాల్పడిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ప్రకటించడంతో ఈ అంశం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ఇంతకాలం ఈ సంఘటనను బయట ప్రపంచానికి తెలియకుండా ఎందుకు తొక్కి పెట్టారో కూడా, అప్పటి పాలక మండలి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని కూడా మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. తిరుమల కొండపై సంచలనం కలిగించిన ఈ కుంభకోణం అధర్మ పాపపు కార్యక్రమాల వెనుక వివరాలను ఒకసారి పరిశీలిస్తే....

తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు వేసే కానుకల ద్వారా ప్రతినిత్యం నాలుగు కోట్లకు పైగా ఆదాయం వస్తుంది. శ్రీవారి ఆలయ వ్యవహారాల సాంప్రదాయాలను పర్యవేక్షించే ఆలయ పెద్దగా పెద్ద జీయర్ స్వామి వ్యవహరిస్తుంటారు. ఆయన వద్ద శిష్యరికం చేస్తున్న రవికుమార్ అనే వ్యక్తి గత 20 ఏళ్లుగా తిరుమల శ్రీవారి ఆలయంలో పరకామణిలో హుండి కానుకలను లెక్కిస్తుంటారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం పెద్ద జీయర్ స్వామీజీ కి చెందిన వారిని ఆలయం లోపలికి వెలుపలికి వచ్చే సమయంలో పెద్దగా తనిఖీ చేయడం జరగదు.

కానీ ఓ రోజు అనుకోకుండా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పరకామణికి వెళ్లి వస్తున్న రవికుమార్ ను ఆకస్మికంగా వెలుపలికి వెళుతుండగా తనిఖీ చేశారు. దీంతో ఆయన వద్ద అనూహ్యంగా మలమూత్ర విసర్జన ప్రదేశంలో దాచి ఉంచుకొని, దొంగతనంగా తీసుకెళ్తున్న విదేశీ యూఎస్ డాలర్లు భారీ ఎత్తున బయటపడ్డాయి.

ఆశ్చర్యపోయిన టిటిడి విజిలెన్స్ అధికారులు మొత్తం కూపీ లాగారు.

ఇంతకాలం రవికుమార్‌ను తనిఖీ చేయకపోవడం ఎంత పెద్ద తప్పిదమో తెలుసుకుని ఆలోచనలో పడ్డారు. గత 20 ఏళ్లుగా పరకామణిలో కానుకలను లెక్కింపు చేస్తున్న రవి కుమార్ ప్రతిరోజు ఇలా మలమూత్ర విసర్జన ప్రాంతంలో సీసీ కెమెరాలకు ఒక సైతం దొరకకుండా యూఎస్ డాలర్లు, విదేశీ కరెన్సీ మాత్రమే దొంగతనంగా తీసుకెళ్తుండేవాడు.

మలమూత్ర విసర్జన ప్రాంతంలో ఇలా విదేశీ కరెన్సీని దొంగతనం చేసేందుకు కోసమే చెన్నైలో ఒక ఆసుపత్రిలో మలమూత్ర విసర్జన ప్రాంతంలో విదేశీ కరెన్సీని దాచి ఉంచేం



దుకు, ప్రత్యేకంగా సర్జరీ చేసి ఏర్పాట్లు కూడా చేసుకున్నారని తెలిస్తే మరింత ఆశ్చర్యం కలిగించక మానదు. కానీ ఇది వాస్తవం అని తేలింది. ఇలా విదేశీ కరెన్సీ ని యదేచ్ఛగా అందరి కళ్ళు కప్పి దొంగతనం చేస్తూ రవికుమార్ దాదాపు 150 కోట్లకు పైగా విలువచేసే ఆస్తులు అపార్ట్మెంట్లు, ప్లాట్లు, స్థలాలు, ఆభరణాలు, తదితర ఆస్తులు, కూడబెట్టుకున్నట్లు విచారణలో వెల్లడైంది.

జూలై 2022లో బయటపడిన ఈ అక్రమ వ్యవహారం గుట్టుచప్పుడు కాకుండా నొక్కి పెట్టేందుకు అప్పటి ఈవో, ఎస్పీ, తిరుమలలో పనిచేసే ఒక సీఐ రంగంలోకి దిగారు. వ్యవహారం బయటకు పడకుండా కొంతకాలం నొక్కి పెట్టారు. శ్రీవారి సొమ్మును నొక్కేసిన నిందితుడు రవికుమార్ వద్దనుండి ఆస్తులను జప్తు చేసి.. చట్ట ప్రకారం చర్యలు తీసుకొని అతనికి శిక్షపడేలా చేసి, దేవుడికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయాల్సిన అధికారులు...టీటీడీ సంస్థ పరువు బజారున పడుతుందని చిన్న సాకు చూపించి, తెర వెనుక భారీ ఎత్తున అక్రమాలకు తెగబడ్డారు.

అతని ఆస్తులు అన్ని లెక్క కట్టారు. వాటిలో కొన్ని తిరుమల తిరుపతి దేవస్థానానికి స్వయంగా నిందితుడు రవి కుమార్ విరాళంగా ఇస్తున్నట్లుగా సృష్టించి, కొన్ని ఆస్తులను టిటిడి సంస్థ పేరిట రాయించారు. నిందితుడు రవికుమార్ పేరిట ఉన్న మరికొన్ని ఆస్తులను పోలీస్ అధికారులు తమ బంధువుల పేరిట రాయించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇదే విషయాన్ని అప్పట్లో నిందితుడు రవికుమార్ కూడా పోలీసులు తమను విచారణ పేరిట వేధిస్తున్నారని ఆరోపణలు చేయడం గమనార్హం. కానీ ఈ విషయాన్ని నిందితుడి ఆరోపణలుగా ఎవరు పెద్దగా పట్టించుకోలేదు.

కానీ తెర వెనుక సూత్రధారులు మాత్రం నిందితుడైన రవికుమార్ ను అన్ని విధాల పీల్చి పిప్పి చేశారు. ఇంత పెద్ద సంఘటనపై మళ్లీ భవిష్యత్తులో సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందనే దూర ఆలోచనతో రవి కుమార్ పై తేలికపాటి చిన్న పెట్టీ కేసు పెట్టారు. ఆ కేసును కూడా లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో పరిష్కరించేశారు.

రవికుమార్‌కు చెందిన ఆస్తులను టిటిడి పేరిట రాయించుకున్న సందర్భంలో మాత్రం.. ఆయన ఆస్తులు టీటీడీకి విరాళం ఇస్తున్నట్లుగా పాలకమండలిలో ఒక తీర్మానం కూడా ఆమోదించారు. అయితే ఈ తీర్మానాన్ని మీడియాకు వెల్లడించకుండా రహస్యంగా అలాగే ఉంచేశారు. దొంగతనం చేసిన దొంగను కాపాడేందుకు, తాము దొంగలుగా మారి దొంగకు చెందిన ఆస్తులు పంచుకుని తప్పుల మీద తప్పులు చేసిన అధికారులు, రెడ్ హ్యాండెడ్‌గా సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి ఇప్పుడు దొరికిపోయారు.

అయితే ఈ సంఘటనపై లోతుగా పరిశోధనాత్మక అంశాలన్నీ వెలుగులోకి తీసుకొచ్చి. మీడియా ద్వారా అప్పట్లోనే గట్టి ప్రయత్నం చేసిన ఒక ఎలక్ట్రానిక్ మీడియా సంస్థకు చెందిన నలుగురు మీడియా ప్రతినిధులపై, టీటీడీ లో ఆధర్మ పాలన వెలగబెట్టిన అధికారి అక్రమ కేసులు బనాయించారు. అక్రమాలకు వంత పాడిన పోలీసు అధికారులు మీడియా ప్రతినిధులను వెతికి పట్టుకొని అరెస్టు చేయించే ప్రయత్నం చేశారు.

ఆ విధంగా తమ ఈగో చల్లార్చుకునే ప్రయత్నం అధికారులు చేశారు. కానీ దేవుడున్నాడు అనే భక్తుల నమ్మకం నిజమయ్యేలా.. ఇప్పుడు ఈ సంఘటనపై సాక్షాత్తు పూర్తి వివరాలతో శాసనమండలిలో దేవాదాయ శాఖ మంత్రి రామ్ నారాయణ రెడ్డి విచారణ జరిపి దోషులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించడం హర్షణీయం.

# చేతగాని ప్రభుత్వం



- జగన్ సీఎంగా, వైసీపీ అధికారంలో ఉన్నట్టు కనిపిస్తోంది
- రాష్ట్రంలో ఏమైనా లోపాయికారీ ఒప్పందాలు, రాజకీయాలు జరుగుతున్నాయా ?
- పెద్దిరెడ్డి కుటుంబానికి చెంచాగిరి చేసిన పోలీసు అధికారులకి పలమనేరులో కీలక పోస్టింగ్స్
- పోలీసు వ్యవస్థలో వైసీపీ పార్టీకి పట్టు
- అధికారంలో పేరుకే కూటమి
- పోలీసు వ్యవస్థ మొత్తం వైసీపీ కనుసన్నల్లోనే
- బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ విమర్శ

విజయవాడ,మహానాడు:

రాష్ట్రంలో పేరుకి మాత్రమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలో ఉంది. కానీ ఇప్పటికీ పోలీసు వ్యవస్థ సహా కీలక వ్యవస్థలు వైసీపీ కనుసన్నల్లోనే ఉన్నాయని బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ విమర్శించారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే.. రాష్ట్రంలో జగన్ సీఎంగా, వైసీపీ అధికారంలో ఉన్నట్టు కనిపిస్తోందనీ.. రాష్ట్రంలో ఏమైనా లోపాయికారీ ఒప్పందాలు, రాజకీయాలు జరుగుతున్నాయా అనే అనుమానాలు ఉన్నాయని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఇవిగో కీలక ఉదాహరణలు..

"307 (హత్యాయత్నం) కేసులో నిందితుడుగా వున్న వైసీపీ నుండి పోటీ చేసిన అభ్యర్థిని బెంగుళూరు ఎయిర్పోర్ట్ అధికారులు పట్టుకుని ఆంధ్ర పోలీసులకి అప్పజెబితే.. 41 నోటీసు ఇచ్చి పెళ్ళి కొడుకుని సాగనంపినట్టు పంపారు. ఈ మాత్రం దానికి ఇంత హడావిడి, హంగామా అవసరమా అంటూ దుయ్యబట్టారు.

"పుంగనూరులో పది రోజుల కిందట ఇరు వర్గాలకు జరిగిన గొడవల్లో ఎంపీ మిథున్ రెడ్డి సహా మాజీ ఎంపీ రెడ్డప్ప తదితరులపై 307 కేసులు నమోదైన ఇప్పటికే అరెస్టులు చేయలేదు". "అంగళ్ళు అల్లర్లలో చంద్రబాబు గారితో పాటు ఆ పార్టీ కి చెందిన వందలాది కార్యకర్తలపై అక్రమంగా 307 కేసులు పెట్టి, వేధించిన అప్పటి అన్నమయ్య జిల్లా SP గంగాధర్‌ను కృష్ణ జిల్లాకు SPగా పోస్టింగ్ ఇవ్వగా.. ఆయన అక్కడ వైసీపీ మాజీ మంత్రి కొడాలితో కలిసి టీడీపీకి వ్యతిరేకంగా పని చేస్తున్నా.. ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని రామచంద్ర యాదవ్ తెలిపారు.

"పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి కుటుంబానికి చెంచాగిరి చేసిన పోలీసు అధికారులని పలమనేరులో కీలక పోస్టింగ్స్ లో నియమించిన స్థానిక ఎమ్మెల్యే ఒకరు ఉండగా.. మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీస్ లో ఫైల్స్ దహనం కేసులో ప్రధాన నిందితుడిని పెళ్ళి కొడుకుని పంపినట్టు ఢిల్లీకి సాగనంపింది స్థానిక పోలీసులేనని.. దీనిపై ప్రభుత్వం నిద్ర పోతుందా అంటూ విమర్శించారు.

ఇలా రాష్ట్రంలో అనేక సంఘటనలు చూస్తుంటే పోలీసు వ్యవస్థలో వైసీపీ పార్టీకి వున్న పట్టు అర్థమవుతోంది. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే తొందర్లోనే పెద్దిరెడ్డి కుటుంబానికి చెంచాగిరి చేసి వేల మందిపై అక్రమ కేసులు పెట్టి వేధించిన రిషాంత్ రెడ్డి, అమ్మిరెడ్డి లాంటి అధికారులకు ప్రమోషన్ ఇచ్చి కీలకమైన పోస్టింగ్స్ ఇచ్చే అవకాశం ఉందని" అనుమానాలు వ్యక్తం చేశారు.

జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అవినీతి, అరాచకాలు చేసిన అధికారులకు మీరు ఇలా అందలం ఎక్కిస్తుంటే.. మీ హయాంలో కూడా ప్రోత్సహిస్తుంటే.. నిజాయితీగల అధికారుల ఆత్మస్థైర్యం దెబ్బతీయడంతో పాటు, ప్రజల్లోకి కూడా తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. కాబట్టి ప్రభుత్వ పెద్దలు ఈ వ్యవహారంలో పునరాలోచన చేయాలని బీసీ వై పార్టీ తరపున కోరుతున్నాం.

మీరు కనీసం సమీక్ష చేసుకొని, సరిదిద్దకపోతే ఈ వ్యవహారం, జరుగుతున్న ఘటనలు రాష్ట్రంలో అరాచక అధికారులకు టీడీపీ కొమ్ముకాస్తున్నట్టు కనిపిస్తోందనీ. ఓ విధంగా ఏమైనా లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయా అనే అనుమానాలు సాధారణ ప్రజల్లో కూడా కలుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.





# వాస్తు అద్భుతాలకు తెలంగాణ నిలయం

- కుతుబ్ షాహీ హెరిటేజ్ పార్క్ వద్ద కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:


తెలంగాణ ప్రభుత్వం, ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ ఆధ్వర్యంలో జరుగుతున్న పునరుద్ధరణ ప్రాజెక్ట్ ముగింపు కార్యక్రమంలో మీ అందరితో కలిసి పాల్గొనడం నాకు ఆనందంతో పాటు గౌరవంగా ఉంది.

వేల సంవత్సరాల నాటి చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలతో నిండిన తెలంగాణ కు మీలో ప్రతి ఒక్కరికి స్వాగతం. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్ షాహీలు మరియు ఇతరులు ఈ ప్రాంతాన్ని పాలించారు. ప్రతి ఒక్కరు వారి ప్రత్యేకమైన సాంస్కృతిక ముద్రను వేశారు.

చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్‌షాహి సమాధులు, పైగా సమాధులు, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, అలంపూర్ దేవాలయాలు వంటివి వాస్తు అద్భుతాలకు తెలంగాణ నిలయంగా ఉంది. శతాబ్దాలుగా హైదరాబాద్ 'గంగా-జమునా తెహజీబ్'గా పిలువబడుతు బహుళ జాతులు, సంస్కృతుల సామరస్యాన్ని, సహజీవనాన్ని చూసింది.

కుతుబ్ షాహీ హెరిటేజ్ పార్క్, సెవెన్ టూంబ్స్ ఔట్స్ షాహిన్ రాజవంశం నిర్మాణ నైపుణ్యానికి, సాంస్కృతిక గొప్పతనానికి నిదర్శనంగా నిలుస్తాయి. మన ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడటం తో పాటు ప్రపంచ పటంలో సగర్వంగా ఉంచుతుంది. యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ ప్రదేశం రామప్ప దేవాలయానికి తెలంగాణ గర్వకారణం.

2013లో MOUతో ప్రారంభించి,100 కంటే ఎక్కువ స్మారక చిహ్నాల పరిరక్షణ తో పాటు 106 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన ఈ కార్యక్రమం అతిపెద్ద పరిరక్షణ ప్రయత్నానికి నిదర్శనం. ఆఘాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ సహకారానికి , ఉదారతకు తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ ప్రజల తరపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా హాజరైన విశిష్ట అతిథులందరికీ, ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌కి ధన్యవాదాలు.



# భయం గుప్పిట్లోకి రాష్ట్రం

- హెూం మంత్రి రాజీనామా చేయాలి
- వైసీపీ ఎంపి విజయసాయిరెడ్డి డిమాండ్

విజయవాడ,మహానాడు:

హెూమ్ మంత్రి మాటలు కోటలు దాటుతున్నా చేతలు గడప దాటడం లేదు, 'బొల్లి' మాటలతో కాలక్షేపం చేయడం వల్లనే, రాష్ట్రం భయం గుప్పిట్లోకి వెళ్ళిపోయింది, బయటకు వస్తే, ఏమవుతుందో తెలియని దారుణ స్థితి, దీనికి బాధ్యత హెూమ్ మంత్రిదే. హత్యలు జరగకుండా చూడడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది ఇది హెూం మంత్రి వైఫల్యం. నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి.



ప్రభుత్వ వైఫల్యంపై కూడా గవర్నర్ విచారణకు ఆదేశించాలి.

# 'గరీబ్‌రథ్'లో కొత్త ప్రయాణ అనుభూతి

(వాసు)

విశాఖ-సికింద్రాబాద్-విశాఖ మధ్య నడిచే గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌కు కొత్త రూపురేఖలు వచ్చాయి. ఇటీవల ఈ రైలు



ఐసీఎఫ్(ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ) నుంచి ఎల్‌హెచ్‌బీ (లింక్ హాఫ్‌మన్ బుష్)కి మారింది. ఎల్‌హెచ్‌బీ బోగీల్లో ఆధునిక సదుపాయాలతో పాటు రెండు సైడ్ బెర్తులు మాత్రమే ఉండటంతో ప్రయాణికులకు కొంత ఉపశమనం కలిగినట్లయింది.

గతంలో మూడు సైడ్ బెర్త్‌లు ఉండేవి. మధ్యతరగతి ప్రయాణికులకు దృష్టిలో ఉంచుకొని ఎకానమీ బోగీలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఒక్కో బోగీకి 80 సీట్ల చొప్పున మొత్తం 18 బోగీలకు కలిపి 1440 సీట్లు ఉండటం విశేషం. పాత గరీబ్‌రథ్ కంటే కొత్తదాంట్లో ప్రయాణికులకు అదనంగా 100 సీట్లు అందుబాటులోకి వచ్చాయి.

ఛార్జీల ధరల్లో ఎటువంటి మార్పు లేదు. అంతేకాకుండా పరిశుభ్ర టాయిలెట్లతోపాటు అత్యాధునిక డస్ట్‌బిన్, వాష్ బేషిన్‌లు ఏర్పాటు చేయడంతో గరీబ్‌రథ్ రైలు కొత్త ప్రయాణ అనుభూతిని పంచుతోంది

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 29, జులై 2024

## పెద్దిరెడ్డి పీఏ శశికాంత్ నివాసంలో ముగిసిన సోదాలు

- మదనపల్లె ఫైళ్ల దగ్ధం కేసులో పోలీసుల విచారణ వేగవంతం
- గత రాత్రి నుంచి హైదరాబాదులోని శశికాంత్ నివాసంలో సోదాలు
- శశికాంత్ నివాసంలో భారీగా ఫైళ్లను గుర్తించిన పోలీసులు!




హైదరాబాద్,మహానాడు:

మదనపల్లె ఫైళ్ల దగ్ధం వ్యవహారంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. హైదరాబాదులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి పీఏ శశికాంత్ నివాసంలో సోదాలు ముగిశాయి. ఏపీ పోలీసులు నిన్న రాత్రి నుంచి హైదరాబాదులోని అయ్యప్ప సొసైటీలో ఉన్న శశికాంత్ ఇంట్లో సోదాలు నిర్వహిస్తున్నారు. పోలీసులు శశికాంత్ నివాసంలో భారీగా ఫైళ్లను గుర్తించారు. పోలీసులు శశికాంత్ నివాసం నుంచి నాలుగు పెట్టెల నిండా ఫైళ్లను తరలించినట్టు తెలుస్తోంది. పోలీసులు ఈ సోదాల్లో పలు కీలక పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.

## అనువంశిక అర్చకత్వమే శ్రేయస్కరం

- జాతీయ సైవాగమ సదస్సు తీర్మానం
- రంగరాజన్‌కు అర్చక శిరోమణి బిరుదు

హైదరాబాద్,మహానాడు:

చెరువుగట్టు లోని శ్రీసోమేశ్వర శివజ్ఞానపీఠం, తెలంగాణ ఆదిశైవబ్రాహ్మణ అర్చకసంఘం దేవాదాయ ధర్మాదాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో త్రి దినాత్మక శైవాగమ జాతీయ సదస్సు వైభవముగా జరుగుతున్నది. వందల మంది శైవాగమ విద్వాంసుల ప్రవచనములతో పండితుల విశిష్టమైన ఉపన్యాసములతో, అనేకమంది ప్రధాన దేవాలయముల ప్రధానార్చకుల




అనుభవముల పాఠములతో శైవాగమ జిజ్ఞాసులు ఉపస్థితులు కాగా, దక్షిణాది రాష్ట్రములగు కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రరాష్ట్రముల నుండి ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ పండితులు హాజరవుతున్న జాతీయ శైవాగమ సదస్సు పలు తీర్మానాలను చేసింది.

ఆలయాల్లో సంప్రదాయ అర్చకత్వాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతూ శైవాగమ జాతీయ సదస్సు తీర్మానం... వంశపారంపర్య అర్చకుల బదిలీకి తెలంగాణ దేవాదాయ శాఖ చేపట్టిన చర్యపై దేశవ్యాప్తంగా ఉన్న పండి



తులు హాజరైన జాతీయ సదస్సు విమర్శించింది. అర్చకుడు మరియు దేవాలయంలోని దైవానికి ఉన్న బంధం విడదీయ రానిదని స్పష్టంగా నిర్దేశించిన వివిధ ఆగమాలను సమావేశం ప్రస్తావించింది.

అర్చక కుటుంబంలోని తరాలు దేవతతో ఆధ్యాత్మిక బంధంలో ఉన్నాయి. 2007లో సవరించబడిన చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019 నుండి అమలకు వచ్చేసిందని ఈ చట్టం తెలంగాణలో ఇంకా అమలుపరచబడలేదని సమావేశంలో పండితులు వాపోయారు.

ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని వెంటనే తగిన చర్యలు చేపట్టాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఇదే విషయమై మాట్లాడిన చిల్కూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ ..ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం వంశపారంపర్య అర్చకుల పట్ల సానుకూలంగా ఉందని త్వరలో శుభవార్త వస్తుందని హామీ ఇచ్చారు.

సవరణ చట్టాన్ని అమలు చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా హామీ ఇచ్చారని రంగరాజన్ గుర్తు చేశారు. సమాజానికి శ్రేయస్సు కలిగే విధంగా అర్చక లోకానికి ఎన్నో ఉపకారాలు చేస్తున్న రంగరాజన్ ని అర్చక శిరోమణి బిరుదుతో సదస్సు సన్మానించింది

## ఎర్రంశెట్టి నర్సయ్యకు విద్యార్థుల వీడ్కోలు



నరసరావుపేట,మహానాడు:

మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయుడు ఎర్రంశెట్టి నర్సయ్య పదవీవిరమణ వీడ్కోలు సభ విద్యార్థుల అభినందల మధ్య జరిగింది. తమకు విద్యాబుద్ధులు నేర్పిన నర్సయ్య మాస్టారుకు విద్యార్థులే కాకుండా, తమలో స్ఫూర్తినింపిన సహచర ఉపాధ్యాయులు సైతం నర్సయ్య మాస్టారు గొప్పదనాన్ని ప్రస్తుతించారు.

వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో జరిగిన నర్సయ్య మాస్టారి పదవీవిరరణ వీడ్కోలు సభకు.. మడకా సత్యనారాయణ, పోలపెద్ది రాధాకృష్ణమూర్తి, చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, తోమసయ్య, మహమూద్, కోటేశ్వరావు, మార్తి కృష్ణ మూర్తి, జమ్ముల రాధాకృష్ణ, సులేఖ, వరదయ్య, మామిడి సుబ్బారావు, ఉప్పల పాటి రంగమోహన్, ఎంఎల్‌వీఆర్‌ప్రసాద్, మార్తి చంద్రశేఖర్, స్థానిక నేతలు చల్లా శ్రీనివాస్, వై.చెంచయ్య తదితరులు హాజరయి.. నర్సయ్య మాస్టారి రిటైర్మెంట్ జీవితం సాఫీగా సాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నరసయ్య మాస్టారు.. ఉపాధ్యాయ జీవితంలోని ఆటుపోట్లను ప్రస్తావించారు. ఎన్ని పదవులున్నా ఉపాధ్యాయుడి పదవికి ఉన్న విలువ, గౌరవం మరెవరికీ సాధ్యం కాదన్నారు. ఈ సందర్భంగా ఆయన తన విద్యార్థి జీవితం, టీచరుగా విద్యార్థులతో తన అనుభవాన్ని పంచుకున్నారు. తన ఉపాధ్యాయ జీవితంలో తనకు సహకరించిన వారిని గుర్తుచేసుకుని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు-సహచర ఉపాధ్యాయులు, చిన్ననాటి మిత్రులు నర్సయ్యను సత్కరించారు.

## భగవద్గీతతో ఒత్తిడిని జయించా..

- ఫైనల్ రౌండ్స్‌కు ముందు కూడా భగవద్గీత చదివా
- ఒలింపిక్ విజేత మనూ భాకర్

న్యూఢిల్లీ, మహానాడు:

భగవద్గీత నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని ఒలింపిక్ విజేత మనూ భాకర్ తెలిపారు. పతకం సాధించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ”ఫైనల్ రౌండ్స్ కు ముందు కూడా నేను భగవద్గీత చదివా. నా ఫోకస్ జరగాల్సిన దాని పైనే. ఫలితం గురించి ఆలోచించలేదు. భగవద్గీత చదివితే పాజిటివ్ ఎనర్జీ వస్తుంది’ అని ఆమె పేర్కొన్నారు. పతకం సాధించడం గొప్ప అనుభూతి. నా వెన్నంటి నిలిచిన అందరికీ కృతజ్ఞతలు. కోచ్ జస్పాల్ రాణా, స్పాన్సర్లకు ధన్యవాదాలు” అని తెలిపింది.

### మను భాకర్‌తో మాట్లాడిన ప్రధాని మోదీ

పారిస్ ఒలింపిక్స్‌లో భారత షూటర్ మను భాకర్ కాంస్య పతకం సాధించి చరిత్ర సృష్టించింది. ఆమె 10 మీటర్ల



ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆమెతో ఫోన్‌లో మాట్లాడారు. ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భారత్ తరఫున షూటింగ్‌లో పతకం గెలిచిన తొలి మహిళగా రికార్డుల కెక్కడంతో ఈ విజయం మరింత ప్రత్యేకంగా మారిందని పేర్కొన్నారు. ఇది అపురూపమైన విజయం అని తెలిపారు.

## ఇంధన సామర్థ్య రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలు

- దక్షిణాది రాష్ట్రాలకు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ సూచన
- 60 క్లస్టర్లలో వడ్డీ రాయితీ పథకాన్ని అమలు చేయనున్న బీఈఈ
- ఇంధన సామర్థ్యంలో పెట్టుబడులకు డెస్టినీగా ఆంధ్రప్రదేశ్
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో సమగ్రాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌లా అమరావతి రాజధాని
- అమరావతి నిర్మాణంలో కీలక పాత్ర పోషించనున్న మిషన్ లైఫ్ లక్ష్యాలు



అమరావతి,మహానాడు:

సహజ వనరుల సంరక్షణ, సమగ్రాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్ లాంటి ఇంధన సామర్థ్య రంగంలో పెట్టుబడులు ఆహ్వానిం చేందుకు దక్షిణాది రాష్ట్రాల్లో అపారమైన అవకాశాలున్నాయని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ(బీఈఈ) సెక్రటరీ మిలింద్ దేవ్ రా అన్నారు. ఇంధన సామర్థ్యంలోనూ పెట్టుబడులకు ఎర్ర తివాచీ పరిస్తే.. ఆ పెట్టుబడులు భవిష్యత్తులో ప్రతి రాష్ట్రానికి అత్యుత్తమ ఆర్థిక వనరులుగా మారనున్నాయని దేవ్‌రా స్పష్టం చేశారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ(బీఈఈ) అమలు చేస్తున్న మిషన్ లైఫ్ కార్యక్రమం.. దేశంలోని సహజ వనరుల సంరక్షణకు కీలకంగా వ్యవహరించనుందని స్పష్టం చేశారు.

సమగ్రాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌లా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఏపీ రాజధాని అమరావతిలో పెట్టుబడులకు అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న రోడ్‌మ్యాప్‌కు మిషన్‌లైఫ్ దోహదపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అన్ని స్టేట్ డిజిగ్నేటెడ్ ఏజెన్సీలు (ఎస్‌డిఎ)లు ఇంధన సామర్థ్యం, మిషన్ లైఫ్ లక్ష్యాలపై దృష్టి సారించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ(బీఈఈ) పిలుపునిచ్చింది. పారిశ్రామిక రంగంతో పాటు పట్టణాభివృద్ధి, నిర్మాణం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించే అపారమైన సామర్థ్యాల్ని సొంతం చేసుకోవడంతో పాటు రాష్ట్రం అంతర్జాతీయంగా గుర్తింపుపొందేందుకు అవకాశాలు ఉన్నాయని బీఈఈ సూచించింది.

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు గ్రోత్ ఇంజిన్ అయిన రాజధాని అమరావతి.. అంతర్జాతీయ పెట్టుబడులకు స్వర్గధామంగా మారబోతోందనీ.. ప్రపంచమంతా.. ఏపీ రాజధాని వైపు చూస్తోందని బీఈఈ సెక్రటరీ మిలింద్ దేవ్ రా చేశారు. ఏపీతో పాటు వివిధ దక్షిణాది రాష్ట్రాల ఏజెన్సీలు అమలు చేస్తున్న బీఈఈ కార్యక్రమాల స్థితిగతులు, ప్రస్తుతం మిషన్‌లైఫ్ అమలు ప్రభావం తదితర అంశాలపై బీఈఈ డైరెక్టర్లు, తదితర అధికారులు వివరణాత్మకంగా చర్చించారు.

అనంతరం.. బీఈఈ సెక్రటరీ మాట్లాడుతూ దేశమంతటా ఇంధన సామర్థ్యం ద్వారా సాధించిన ముఖ్యమైన ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాల్ని ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు పొందే అద్భుత ప్రతిఫలాల గురించి వివరించారు.

### 2030 నాటికి 1.5 ట్రిలియన్లకు...

ఇంధన సామర్థ్యం, విద్యుదీకరణలో వార్షిక పెట్టుబడులను 2030 నాటికి 1.5 ట్రిలియన్లకు పెంచేందుకు ప్రపంచ మార్కెట్‌లో అపారమైన అవకాశాలున్నాయని మిలింద్ తెలిపారు. ఇంధన సామర్థ్య నిర్వహణ కోసం ప్రతి ఏటా 840 యూఎస్ డాలర్లు కేటాయించబోతున్నారని వివరించారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో, బీఈఈ అవలంబించిన ఇంధన శక్తి సామర్థ్య చర్యల ద్వారా అక్షరాలా రి.1,60,721 కోట్ల విలువైన ప్రయోజనాల్ని భారత్ పొందిందనీ.. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయ ప్రోత్సాహాన్ని అందించిందని వెల్లడించారు.

ఇదే సమయంలో కర్బన ఉద్గారాలను కూడా గణనీయంగా తగ్గించడంతో పాటు దేశ స్థిరమైన ఆర్థికాభివృద్ధి లక్ష్యాలకు దోహదం చేశాయని అన్నారు. ఈ ఇంధన ఆదాయం ఏటా 249.88 బిలియన్ యూనిట్ల విద్యుత్, 23.85 మిలియన్ టన్నుల ఆయిల్ థర్మల్ ఎనర్జీకి సమానమని తెలిపారు. మొత్తం 44.43 మిలియన్ టన్నుల చమురు ఆదాకు కూడా సమానమైనీ.. ఇది దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యుత్ సరఫరాలో 6 శాతం వాటా కలిగి ఉన్నట్లుగా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని బీఈఈ సెక్రటరీ ఉద్ఘాటించారు.

### సీఎం చంద్రబాబు సహకారమందిస్తున్నారు..

అక్షర క్రమంలోనే కాకుండా.. అభివృద్ధిలోనూ విజన్ తో ముందుకెళ్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. పెట్టుబడులకు స్వర్గధామంగా మారే దిశగా అడుగులు వేస్తోంది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్స్‌ని ఆకర్షించేలా అద్భుత వనరులున్న రాష్ట్రంగా ఏపీ గుర్తింపు పొందింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో.. రాజధాని అమరావతితో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

ఇంధన వనరుల పొదుపు సామర్థ్య నిర్వహణలో భాగంగా ఏపీ ప్రభుత్వం బీఈఈకి అందిస్తున్న సహాయ సహకారాలు అద్భుతమని సెక్రటరీ వెల్లడించారు. సంపూర్ణ మద్దతుని అందిస్తున్న ఏపీ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఇంధన సామర్థ్య నిర్వహణని వేగవంతం చేస్తూ.. ఏపీలోని ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ని సరఫరా చెయ్యాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్న సీఎం దూరదృష్టికి బీఈఈ అమలు చేస్తున్న విధానాలు ప్రధాన ప్రభావాన్ని చూపుతాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.

మిషన్‌లైఫ్ కార్యక్రమాలకు పూర్తి మద్దతునందిస్తూ.. ముఖ్యమంత్రి కార్యాలయం, ఇంధన శాఖ కార్యదర్శి విజయానంద్ సహకారంతో దక్షిణాది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మీడియా అడ్వైజర్ రూపొందించిన మిషన్‌లైఫ్ పోస్టర్ సీఎం ఆవిష్కరించడం.. పర్యావరణ పరిరక్షణ, ఇంధనవనరుల పొదుపుపై ఆయనకున్న చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తోందన్నారు. ఇంధన సామర్థ్యం, స్థిరమైన అభివృద్ధికి సహకారం అందించేలా ఏపీ ఎనర్జీ విభాగం నిబద్ధతతో పనిచెయ్యడం.. ఈ కార్యక్రమాలు సఫలీకృతం కావడానికి కీలకమని అన్నారు.

### ఎనర్జీ ఎఫిషియన్సీలో అవకాశాలు పుష్కలం..

పరిశ్రమలు, వ్యవసాయం, గృహనిర్మాణం, గ్రామీణాభివృద్ధి, పురపాలక రంగాల్లోనే కాకుండా.. ఇంధన సామర్థ్యంలోనూ పెట్టుబడులకు గణనీయమైన అవకాశాలున్నాయి. దీనికి సంబంధించిన అంశాల్ని బీఈఈ వెల్లడించింది. ఎనర్జీ రంగంలో పెట్టుబడులు రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు ఉపాధి అవకాశాల్ని, సంపదని సృష్టిస్థాయని బీఈఈ అంచనా వేస్తోంది. ఇంధన సామర్థ్యంలో గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీలో విభిన్నమైన అవకాశాలున్నాయి. ఎనర్జీ ఎఫిషియన్సీలో పెట్టుబడులు పెట్టేందుకు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే కీలకంగా మారనుంది.

### అమరావతిలో అపారమైన అవకాశాలు...

ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా.. రాష్ర ప్రభుత్వం కొత్త రాజధాని అమరావతి నిర్మాణాభివృద్ధి చేస్తున్న సమయంలో మిషన్‌లైఫ్ లక్ష్యాలు మరింత ఊతమివ్వనున్నాయి.పర్యావరణ అనుకూలమైన, ఇంధన-సమర్థవంతమైన ప్రమాణాలను నెలకొల్పడానికి, ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి బీఈఈ కార్యక్రమాలు ఉపయుక్తం కానున్నాయి.

అంతేకాకుండా.. రాజధాని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా.. అంతర్జాతీయ ప్రాముఖ్యతని సంతరించుకునేందుకు అమరావతికి అపారమైన అవకాశాలు ఎదురు చూస్తున్నాయి. కాప్26లో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో విద్యుత్ వినియోగం, ఆర్థిక వ్యవస్థని ప్రోత్సహించేందుకు 2021 నవంబర్‌లో మిషన్‌లైఫ్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. దేశంలో పర్యావరణాన్ని పునర్నిర్మించేందుకు మిషన్‌లైఫ్ కార్యక్రమాన్ని విద్యుత్ మంత్రిత్వ శాఖ ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తోందని బీఈఈ సెక్రటరీ తెలిపారు.

### అన్నింటా అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్

ఎల్‌ఈడీ స్ట్రీట్ లైటింగ్ ప్రాజెక్టు, ఉజాలా పథకం అమలు, ఇంధన పొదుపుని ప్రోత్సహించేలా వ్యవసాయ పంపులు, ఫ్యాన్‌లని ప్రోత్సహిస్తూ.. ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ కీలకంగా వ్యవహరిస్తోంది. ఇంధన సామర్థ్య కార్యక్రమాల నిర్వహణకు గానూ అద్భుతమైన పనితీరు కనబరిచినందుకు 2016-17 ప్రపంచ బ్యాంక్ టాప్ ర్యాంకింగ్ సాధించడంతో పాటు 2015,2016,2017 లో



జాతీయ అవార్డులు రావడం అభినందనీయం.

తదనంతరం ఈ రంగంలో రాష్ట్రపతి అవార్డు కూడా సాధించడం కూడా మంచి పరిణామమని మిలింద్ దేవ్ రా అభినందించారు. 2014 నుంచి పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని పెంపొందించడంలో రాష్ట్రం కీలకంగా ఉందన్నారు. మిషన్ లైఫ్‌లో భాగంగా ఇంధన సామర్థ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా.. ఇంధన పొదుపు ప్రయత్నాలు ఏపీలో మరింత బలోపేతం కానున్నాయని నొక్కివక్కాణించారు.

పర్యావరణ స్పృహతో కూడిన జీవనశైలిని ప్రోత్సహిస్తూ, రాష్ట్ర ఇంధన భద్రత, పెట్టుబడుల ఆకర్షణను పెంపొందిస్తూ.. ఈ పరంపర కొనసాగించాలని ఏపీ ప్రభుత్వాన్ని బీఈఈ కోరింది. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీకి సంపూర్ణ మద్దతుని రాష్ట్రం అందిస్తోందని బీఈఈ సెక్రటరీ ధృవీకరించారు.

### 60 క్లస్టర్లలో వడ్డీ రాయితీ పథకాలు..

ఇంధన పొదుపుని దేశంలోని అన్ని రాష్ట్రాలు, నగరాలు అవలంబించేందుకు బీఈఈ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా, కెమికల్స్ ఫౌండ్రీ టెక్స్‌టైల్, ఫోర్జింగ్, బ్రిక్స్, పేపర్, రిఫ్రాక్టరీ మొదలైన 60 క్లస్టర్లలో వడ్డీ రాయితీ పథకాన్ని అమలు చేయనుంది. కొన్ని దక్షిణాది రాష్ట్రాల క్లస్టర్‌లను కూడా పరిగణనలోకి తీసుకోనున్నారు. బీఈఈ ఈ తరహాలో ఎస్‌డీఏ కార్యక్రమాల్ని రాష్ట్ర స్థాయిలో అమలు చేయాలని నిర్ణయించుకుంది. ఇప్పటికే ఫౌండ్రీ, ఫోర్జింగ్, స్టీల్ రీ రోలింగ్, పేపర్ రంగాల్లో బీఈఈ ఇంధన పొదుపు కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయి. దేశంలోని కీలక రాష్ట్రాలతో పాటు.. అత్యంత అనుకూలమైన.. ప్రోత్సాహకర ప్రభుత్వంగా పేరొందిన ఏపీ.. ఈ విభాగంలో ప్రధాన పాత్ర పోషించి.. ఇంధన సామర్థ్యంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో అత్యుత్తమ రాష్ట్రంగా నిలుస్తుందని బీఈఈ అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే ఈ తరహా ప్రాజెక్టులు సమర్థవంతంగా విజయవంతమవ్వడంతో.. మరింత చురుగ్గా వ్యవహరిస్తూ.. ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పన, జీవన ప్రమాణాల్ని పెంపొందించడం, భావితరాలకు పర్యావరణ, సహజ వననుల్ని సంరక్షించి.. వాతావరణ మార్పుల్ని పరిష్కరించేందుకు ఏపీ ప్రభుత్వం గ్లోబల్ రోడ్‌మ్యాప్ రూపొందించేందుకు బీఈఈ సంపూర్ణ సహకారం అందించనుంది.

- ఎ.చంద్రశేఖర్‌రెడ్డి

(బీఈఈ సదరన్ స్టేట్స్/యూటీ సలహాదారు)

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 29, జులై 2024

## అవనిగడ్డ ఇళ్ల నిర్మాణాలకు అవినీతి సెగగడ్డ

- పక్కదారిపట్టిన స్టీల్, సిమెంట్
- ఎమ్మెల్యే ఏం చేస్తారో?

(సుబ్బారావు)

**అవనిగడ్డ:** గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాల పేరిట జరిగిన అనేక అవినీతి, అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ప్రధానంగా అవనిగడ్డ నియోజకవర్గంలో తవ్వే కొద్ది అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. కొందరు అధికారుల బాధ్యత రాహిత్యంతో లబ్ధిదారులు నిండా మునిగిపోయారు. నియోజవర్గంలోని కొన్ని జగనన్న కాలనీల్లో జరిగిన అవినీతి మరెక్కడా జరగలేదు. అధికారుల నిర్లక్ష్యంతో అనేక తప్పులు జరిగాయి.

పలుచోట్ల గృహ నిర్మాణాల బాధ్యతను స్వయంగా తీసుకున్న అధికారులు సక్రమంగా పనులు చేయించకపోవడంతో ఎక్కడికక్కడ గృహ నిర్మాణాలు అగిపోయి ఉన్నాయి. లక్షలాది



రూపాయల విలువ కలిగిన ప్రజాధనం నిర్లక్ష్య పూరితమైన వైఖరి కలిగిన కొందరు అధికారుల కారణంగా దారి మళ్ళిపోయింది. గత ప్రభుత్వంలో అప్పటి ప్రజా ప్రతినిధుల ఉదాసీన వైఖరి అవినీతికరమైన అధికారులకు వరంగా మారితే, లబ్ధిదారులకు శాపంగా మారింది.

నూతన ప్రభుత్వంలో అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన మండలి బుద్ధ ప్రసాద్ దృష్టికి హౌసింగ్ అక్రమాలు అనేకంగా వస్తూనే ఉన్నాయి. జగనన్న కాలనీల్లోని లబ్ధిదారులు తమకు జరిగిన మోసాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునేలా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దృష్టి సారించారు.

అవనిగడ్డ నియోజకవర్గంలో హౌసింగ్ శాఖ ద్వారా జరిగిన అక్రమాలు ఒక్కొక్కటి గమనిస్తే అధికారుల నిర్లక్ష్యానికి, కొందరి అవినీతికి ప్రత్యక్ష తార్కాణాలుగా నిలుస్తాయి. అసలు మంజూరు కూడా లేనివారు గృహాలు నిర్మించుకున్నారు. వారికి బిల్లులు ఏ విధంగా వస్తాయనేది ప్రశ్నార్థకంగా మారింది.

ఇళ్ళు కట్టిస్తామని లబ్ధిదారుల వద్ద నుంచి డబ్బులు పోగేసిన





కొందరు అధికారులు ఆ ఒప్పుకున్న ఇళ్లను కూడా పూర్తిస్థాయిలో నిర్మించకుండా బిల్లులు మాత్రం పూర్తిస్థాయిలో పొందినట్లు వెలుగులోకి వస్తోంది.

తాము ఒప్పుకున్న లబ్ధిదారులకు చెందిన మెటీరియలును స్వంతం చేసుకొని, దారి మళ్లించి సొమ్ము చేసుకున్న వైనాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి.


ప్రభుత్వ సొమ్ము దోపిడీకి ఎన్ని రకాల అవకాశాలు ఉంటే అన్ని రకాల అవకాశాలను కొందరు అధికారులు సద్వినియోగం చేసుకొని ప్రజాధనాన్ని విపరీతంగా దోచుకుని నిరుపేద లబ్ధిదారులను మోసం చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చి జగనన్న కాలనీల్లో నేడు వందలాది ఇళ్ళు ఫౌండేషన్ స్థాయిని కూడా దాటకుండా చేశాయి.

కోడూరు మండలంలో మూడు వేల బస్తాల సిమెంటు, ఇరవై టన్నుల స్టీలు దారిమళ్ళినట్లు తెలుస్తోంది. అవనిగడ్డ మండలంలో వెయ్యి సిమెంట్ బస్తాలు, 15 టన్నుల స్టీలు దారి మళ్ళినట్లు తెలుస్తోంది. ఘంటసాల మండలంలో నాలుగు వేల బస్తాల సిమెంటు, యాభై టన్నుల స్టీలు దారి మళ్ళినట్లు తెలుస్తోంది. చల్లపల్లి మండలంలో రెండు వేల బస్తాల సిమెంటు, నలభై టన్నుల స్టీలు దారి మళ్ళినట్లు తెలుస్తోంది. నాగాయలంక మండ లంలో వెయ్యి బస్తాల సిమెంటు, పది టన్నుల స్టీల్ దారి మళ్ళి నట్లు తెలుస్తోంది. మోపిదేవి మండలంలో 500 బస్తాల సిమెంటు, పది టన్నుల స్టీల్ దారి మళ్ళినట్లు తెలుస్తోంది.

ఇంకా లెక్కలోకి రాని, లబ్ధిదారులకు చేరని మెటీరియల్ ఇంకెన్ని లక్షల మేరకు దోపిడీకి గురైందో అంతులేని, అంతు చిక్కని వ్యవహారంగా మారిపోయింది. గృహ నిర్మాణ శాఖను ఆసరాగా చేసుకుని అవినీతికి పాల్పడిన వారు ఎవరైనా సరే పట్టుకొని వారి నుంచి ప్రభుత్వ ధనాన్ని రికవరీ చేసి లబ్ధిదారులకు చేర్చి ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగేలా చూడాలని నియోజకవర్గ ప్రజలు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అవనిగడ్డ నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో జరిగిన హౌసింగ్ అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి సమర్థవంత మైన విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన వారిపై గట్టి చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## కడుపు నింపే దేవాలయ నిర్మాత!



ఆ నవయువకుడు తనది కాని దేశంలో ఉద్యోగం చేయడానికి కడుపు చేతితో హెూపట్టుకుని వచ్చాడు.

కావేరి, గోదావరి నదుల దగ్గర ఉద్యోగం చేశాడు. ధవళేశ్వరంలో ఉద్యోగ నిమిత్తం కాపురం ఉన్నాడు.

ఓసారి ఆతని ఇంటిలో పనిచేసే ఆమె ఓ పదిరోజులు పనిలోకి రాలేదు. పదకొండో రోజున పనిలోకి వచ్చిన పనిమనిషిని ఆతని భార్య నిలదీసింది 'పనిలోకి ఇన్ని రోజులనుంచి ఎందుకు రాలేదని?'

అంతే..!

ఆ పనిమనిషి భోరున ఏడవడం మొదలుపెట్టింది. ఆ దొరసాని పనిమనిషిని ఓదార్చి వివరం కనుక్కుంది. ఆరోజులలో గోదారి సీమ అంతా కరువు కాటకాలతో తల్లడిల్లిపోతోంది. కడుపుకింత అన్నం కూడ లేదు. గోదారి ఒండ్రు మట్టిని కూసింత గంజిలో కలుపుకుని అదే అమృతంగా ఇంటిల్లిపాదీ రోజూ తాగి కడుపు నింపుకునే వారు. బతుకు కొనసాగించేవారు.

అలాంటి వేళలో ఎవరో కాస్త కలిగిన మహానుభావులు ఆ పనిమనిషి సంతానమైన ఆడపిల్లను కొనుగోలు చేసేందుకు వచ్చారు. ఆతల్లి ముందు- వెనుకలాలోచించకుండా తన సంతానాన్ని అమ్మేసింది! డబ్బుకోసం కాదు!!

తనెలాగూ తన బిడ్డను పోషించలేదు. కాస్త కలిగిన చోట పడితే కనీసం అదన్నా బతుకుతుందని!!!

ఆ చేతిలో పడ్డ కాసులతో మిగతా కుటుంబం కాలం వెళ్ళదీయచ్చునని!

అమ్మడమంటే అమ్మేసింది కాని అమ్మ మనసును గట్టిపరుచుకోవడానికి సమయం పట్టింది. అందుకే పనిలోకి రాలేకపోయింది. ఇదంతా దొరసానికి భోరున విన్నవించుకుంది.

ఆ తర్వాత ఆ దొరసానికి రెండు రాత్రుళ్ళు కంటికి నిద్ర లేదు. నోటికి ముద్ద పోలేదు. భర్తేమో ఊళ్ళో లేడు.

భర్త రాగానే ఈ విషయాన్నంతటినీ వివరించింది. "మీరు ఇంజనీర్ కదా...

ఇంతటి గోదావరి మహానది ప్రవహిస్తున్నా ఇక్కడి ప్రజానీకాన్ని ఇలాంటి దుర్గతి నుండి తప్పించలేరా"అని నిలదీసింది.

ఆ దొర గారు అప్పుడు ఆలోచించారు.

ఏదో ఒకటి చెయ్యాలనుకున్నాడు. గోదారి నీళ్ళను బీడు భూములలోనికి ప్రవహింప చేయాలనుకున్నాడు. పంటలు పండించి అందరి కడుపు నింపాలనుకున్నాడు.

వెంటనే ప్రభుత్వానికి మహజరు పంపాడు. ఎన్నో తిప్పలు పడి విదేశీ ప్రభుత్వాన్ని ఒప్పించాడు.

కానీ ఇప్పుడొచ్చింది అసలు సమస్య!!

మహెూధృతంగా ఉత్తుంగ తరంగంగా ప్రవహించే గోదావరి నదికి తాను అడ్డుకట్ట వేయగలడా!?

దైవప్రేరేపణ కాకుంటే అసలు తనకా ఆలోచన ఎందుకు వచ్చింది? అని తర్కించుకున్నాడు!

వెంటనే ఓ మెరుపు మెరిసింది!!

తాను కావేరీ నదీ పరీవాహాన్ని అధ్యయనం చేసినప్పుడు ఆనదిపై 900 సంవత్సరాల క్రితమే 'రాజరాజ చోళుడు' ఇసుకతో ఆనకట్టను నిర్మించిన ఘట్టం గుర్తుకొచ్చింది. తాను మాత్రం ఆవిధంగా ఎందుకు చేయకూడదు?అనుకుని తన మిత్రుడు అయిన 'వీరం వీణెన్న'ను వెంటబెట్టుకుని రంగంలోకి దిగిపోయాడు. గోదావరి సీమ అణువణువూ గాలించేశాడు. గోదారమ్మ పాయలుగా చీలుతున్న 'ధవళేశ్వరం- ర్యాలి' గ్రామాల మధ్యన ఆనకట్ట కట్టేడు.

కోట్లాది మంది కడుపులు నింపాడు. శతాబ్దాలకు, సహస్రాబ్దాలకు సరిపడే సంపద కూర్చి పెట్టేడు!!!!!!

ఆ దొర గారే... సర్.ఆర్థర్.కాటన్.....!

అంత కష్టపడ్డందుకు ఆయనకు కలిగిన ఫలితం...

ఆయన ఆనకట్ట పనిమీద దూరంగా ఉన్నప్పుడు ఆయన ముద్దుల కూతురు ఆయన లేకుండానే తుది శ్వాస విడిచింది..!

ఆ పాప సమాధి ధవళేశ్వరంలో ఉంది.

ఆనకట్ట కట్టిన తరువాత ఆయన దాని పర్యవేక్షణలో కోనసీమలో తిరుగుతుండగా ఓ అగ్రహారంలో ఓ ఉదయాన్న ఓ పండితుడు "కాటన్ మహాశయం తన్నమమ" అంటూ సూర్యభగవానునికి అర్ఘ్యమిస్తుండగా చూశాడు.

వెంటనే డఫేదారుని అలా ఎందుకంటున్నాడో కనుక్కు రమ్మని పంపేడు.

"ఇక్కడ ఇంత గోదారి ఉన్నా మాకు మన్నేగాని అన్నమేనాడూ లేదు. కాటన్ దొరగారి పుణ్యమా అని మాకందరకూ అన్నపానాలకు, సిరిసంపదలకూ లోటు లేకుండా బ్రతుకు గడిచిపోతోంది. ఆయనే మా ప్రత్యక్ష దైవం! అందుకే మా సూర్యునితో పాటుగా ఆయనకూ అర్ఘ్యమిస్తు న్నాను" అని అన్నాడట ఆ ఘనాపాటి.

"ఇంతకన్నా నాకింకేం కావాలి?!"

అని తన జీవితచరిత్రలో వ్రాసుకున్న అల్పసంతోషి సర్.ఆర్థర్ కాటన్. ఆ ప్రత్యక్ష దైవానికి ఈ గోదావరి వరదల సందర్భంగా మా రైతులందరి పక్షాన..

అనేకానేక కృతజ్ఞతాంజలులు".పుష్పాంజలులు..

## సెమీఫైనల్స్‌కు భారత స్విమ్మర్




**న్యూఢిల్లీ, మహానాడు:**

ఒలింపిక్స్‌లో భారత మహిళా స్విమ్మర్ దీనిది దేశింగు సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. మహిళల 200 మీటర్ల ఫ్రీస్టైల్ హీట్-1లో ఆమె లక్ష్యాన్ని 2.06.96 నిమిషాల్లో చేరుకుని తొలి స్థానంలో నిలిచారు.

## తమ్ముళ్లు బజ్జున్నారా?

- భారీ విజయంతో టీడీపీ సుషుప్తావ స్థితిలోకి వెళ్ళిపోయిందా!
- చంద్రబాబు, లోకేష్ కూడా పార్టీని వదిలేసి ప్రభుత్వం లో మునిగిపోయారా?
- పార్టీ యంత్రాంగానికి దిశా నిర్దేశం కరువైందా?
- జగనిష్టుల అసత్యాల ఫ్యాక్టరీలనుంచి వెలువడే రాజకీయ కాలుష్యానికి విరుగుడు ఏంటి?
- టీడీపీయులు ఇప్పుడు చేయాల్సింది ఏమిటీ?
- చేయాల్సింది చేయకపోతే... ఏం జరుగుతుంది?
- భోగాది వేంకట రాయుడు విశ్లేషణ!



తమ్ముళ్లు బజ్జున్నారా?

టీడీపీ యంత్రాంగం నిస్తేజం అయిపోయిందా !?

మొన్నటి ఎన్నికల నాటికి, గత ఐదేళ్ల గా తిండీ తిప్పలు లేక, ఆకలితో... ఆకులూ, అలములూ తింటూ అలమటించి నట్టు కనిపించిన తెలుగు తమ్ముళ్లు ఇప్పుడు విశ్రాంతి పర్వం లోకి జారుకున్నారా?

తెలుగుదేశం కూటమికి ప్రజలు 164 /175 సీట్లు కట్టబెట్టడమే ఇందుకు కారణమా? రాజకీయంగా ఇక తాము చేయవలసిన పనులు ఏమీ లేవన్న నిర్లిప్తతకు లోనయ్యారా?

ఒక్క తెలుగు దేశం పార్టీకే 134 సీట్లు ఇవ్వడమే ఓటర్లు చేసిన తప్పా?

భవిష్యత్‌లో.... ఒకవేళ.... ఐతే గియితే....ఖర్మ కాలి.... పవన్ కళ్యాణ్ కి సడెన్ గా ఏ తిక్కో రేగితే .... బీజేపీ కి చురుక్కుమంటూ చేప ముల్లు ఎక్కడో గుచ్చుకుంటే .... ఎవరి దారివారు చూసుకునే పరిస్థితులు ఏర్పడక తప్పని పరిస్థితులు ఒక వేళ గనుక.... ఏర్పడితే బీ, తెలుగు దేశం ప్రభుత్వానికి ఏమీ ఇబ్బంది లేదులే అన్న భరోసా తో తెలుగుదేశం యంత్రాంగం నిద్రాణ స్థితి లోకి జారుకున్నదా?

సరే. ఇంతవరకు బాగానే ఉంది. చంద్రబాబు నాయుడు ప్రజల అభీష్టం మేరకు... నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యారు. రాజకీయ నాయకుడిగానే ఇంతకాలం జనానికి తెలిసిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు రాజనీతిజ్ఞుడు

("స్టేట్స్ మ్యాన్")గా తన ఇమేజ్ మార్చుకోవాలని భావిస్తున్నారా అన్నట్టుగా ఆయన ప్రసంగాలు, నిర్ణయాలు, వ్యవహార శైలి ఉంటున్నాయి. నడక బాగా నిదానంగా ఉన్నదనే సనుగుళ్ళు అక్కడక్కడా వినిపిస్తున్నప్పటికీ చంద్ర బాబు థియరీ.... చంద్రబాబుదే కదా!

నిజానికి, "తెలుగు దేశం" అంటే చంద్రబాబు కాదు. "తెలుగు దేశం "అంటే రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఉన్న కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు,దేశ విదేశాల్లోని అభిమానులు.

వారంతా యాక్టివ్‌గా ఉంటూ క్రియాశీలకంగా వ్యవ హరించబట్టే బీ తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాము కదా అనుకుంటూ టీడీపీ కార్య కర్తలు, శ్రేయోభిలాషులు, ఇప్పుడు ఇనాక్టివ్ అయ్యి, సుషు ప్తావస్థలోకి జారుకున్నారా అనే అభిప్రాయం కలుగుతోంది.

లేకపోతే, 11 సీట్లే కనాకష్టంగా వచ్చిన పార్టీకి నాయకుడైన వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి అనే ఆయన.... రేయింబవళ్ళు చంద్రబాబు పైన, ఆయన నేతృత్వం వహించే ప్రభుత్వం పైన దుమ్మెత్తి పోస్తుంటే, రాజకీయ బురదను పిచికారీలతో స్ప్రే చేస్తుంటేబీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, పార్టీ కార్యాలయాలు, క్రియాశీలక కార్యకర్తలు, వారిని వెనక ఉండి నడిపించే శ్రేయోభిలాషులు, మేధో సంపన్నులు ఏంచేస్తున్నట్టు అనే విషయం అర్థం కావడం లేదు.

ఒకే అబద్దాన్ని రోజులు 10 సార్లు వంతున నెలకు 300 సార్లు, ఏడాదికి 3600 సార్లు, అయిదేళ్లకు కలిపి 18000 సార్లు అదే పనిగా చెబుతుంటే, ప్రజలు నమ్ముతారనే థియరీ లో ప్రగాఢ విశ్వాసం ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి బీ ఆయన పాలు పోసి పెంచుతున్న సాక్షి, దాని అనుబంధ మీడియా.

అందుకే 2019 ఎన్నికలకు ముందు జరిగిన వివేకానంద రెడ్డి హత్యను చంద్రబాబు నాయుడుకు ఆపాదిస్తూ చేసిన ప్రచారమే ఉదాహరణ కదా!

అందువల్ల, ఆయన నోరు తెరిస్తే.... అందులోంచి ఆయ నకు తెలియకుండానే అబద్దాలు అలవోకగా దొర్లు తాయి. అదేదో ఆయన సరదాగా చెప్పడం లేదు. అది జగన్ ఫిలా సఫీ. ఆ నోరు ఓ అసత్యాల ఉత్పత్తి కేంద్రం. ఆ విషయం ఆయనకు తెలిసి ఉండక పోయినా ఆశ్చర్యం లేదు కూడా.

అందువల్ల సాక్షి, దాని అనుబంధ మీడియా ఫిలాసఫీ మరో రకంగా ఎందుకు ఉంటుంది? డ్రిప్ ఇరిగేషన్ లో పైపుల నుంచి నీరు స్ప్రే చేసినట్టు - ఈ అసత్యాల బురదను నిరాఘాటంగా సమాజం పై స్ప్రే చేయడానికి అవసరమైన వనరులు జగన్ బృందం వద్ద... గడ్డి వాముల రేంజ్ లో మేట



వేసి ఉన్నాయి.

మరి ఈ బురద సమాజానికి అంటకుండా తెలుగుదేశం శ్రేణులు క్రియాశీలకం కావలసిన అవసరం లేదా అనే సంశయం 'దేశం' అభిమాన వర్గాలలో వ్యక్తమవుతోంది.

తెలుగు దేశం పార్టీకి రాష్ట్రం లోని 175 నియోజక వర్గాలలోను కార్యకర్తలు ఉన్నారు. స్థానికం గా జనసేన, బీజేపీ కి నియోజక వర్గ స్థాయిలో యంత్రాంగం లేదేమో గానీ, టీడీపీ కి ఎక్కడికక్కడ పార్టీ యంత్రాంగం ఉంది.

అయితే స్తబ్దుగా ఉన్నట్టు ఉన్నది.

నియోజక వర్గ స్థాయిలో పార్టీ ని "మంగళగిరి ఆఫీస్ " వెంటనే క్రియాశీలకం చేయకపోతే, పార్టీ యంత్రాంగం మెల్ల మెల్ల గా అచేతనమై, వచ్చే ఎన్నికల నాటికి - ప్రాక్టీస్ చేయకుండా ఒలింపిక్స్‌కు వెళ్లే క్రీడాకారుడులా తయా రవుతుంది.

ఈ ప్రమాదాన్ని రాష్ట్ర టీడీపీ నాయకత్వం పరిగణన లోకి తీసుకోవాలి.

జగన్ పరివారం... కొత్త ప్రభుత్వం ఏర్పడిన తొలి నుంచే " జగన్ప్ర చారం (గోబెల్స్ ప్రచారం అనే పదానికి పర్యాయ పదం - జగన్ప్ర చారం )

ప్రారంభించారు.

ఏరోజుకారోజు, ఈ జగన్ప్రచారం పై 175 నియోజక వర్గాలలోని టీడీపీ బాధ్యులు , ఆ అసత్యాలను స్థానిక ప్రజల దృష్టికి తీసుకు రావలసిన అవసరం ఉంది. అవసరమే కాదు - అగత్యం కూడా ఏర్పడింది .

ఇది 365 రోజులు ఐ 5 సంవత్సరాలు చేయవలసిన కార్యక్రమం.

స్థానిక మీడియాలో... జగనిజంతో కలుషితం కాని మీడియా ఇంకా ఉంది. ఏరోజుకారోజు సాక్షి మీడియా ప్రచారాన్ని సోదాహరణం గా ఖండిస్తూ..., ఆ అసత్యాలు, ఆ ఆరోపణలు, ఆ ఎదురుదాడులు, ఆ పత్తిత్తు కబుర్లను ప్రజల దృష్టికి తీసుకు వెళ్ళాలి.

దీనికి ఇదే ఓ పెద్ద బృహత్కార్యక్రమం.

175 నియోజక వర్గ కేంద్రాల నుంచి.... ప్రజలకు ఏరోజుకు ఆరోజు ఏమిచెప్పాలో...టీడీపీ కేంద్ర కార్యాలయం 175 నియోజక వర్గాల బాధ్యులకు దిశా నిర్దేశం చేయాలి..

ఉదాహరణకు - తనకు పేరు వస్తుందనే "దిశ" చట్టం ప్రభుత్వం అమలు చేయడం లేదని జగన్ ఆరోపించారు.

టీడీపీ సైన్యం తక్షణమే స్పందించాలి.

" దిశ " చట్టం ఎక్కడ ఉంది బాబూ...? ఎప్పటి నుంచి అమలులోకి వచ్చిందినాయనా ? జగనిష్టులు చెప్పాలని 175 నియోజక వర్గాలలోని టీడీపీ నేతలు స్పందించాలి. అసలు " దిశ" చట్టం అంటూ ఏమీ లేదు. కేంద్రం ఈ డ్రాఫ్ట్ ను ఆమోదించలేదు. ఈ విషయం ప్రజలకు తెలియాలి.

ఈ తరహా అసత్యాలకు, ఆరోపణలకు వైసీపీ డెన్ లో కొరత ఏమీ ఉండదు కనుక, రాష్ట్ర వ్యాప్తం గా టీడీపీ కూడా పూర్తి సన్నద్ధత తో తిప్పికొడుతూ, టీడీపీ " పాయింట్ అఫ్ వ్యూ " ను అలసత్వం లేకుండా ప్రజల దృష్టికి తీసుకెళ్ళాలి. ఇందుకోసం, రాష్ట్రస్థాయి నుంచి నియోజక వర్గం స్థాయి వరకు.... ఒక విభాగం సైతం ఏర్పాటు కావలసిన అవసరం ఉంది.

చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ప్రభుత్వ నిర్వహణ లో మునిగిపోయారు. తెలుగు దేశం పైన...., చంద్రబాబు పైన ఏ రోజు వచ్చే అబద్దాలను ఆరోజే కౌంటర్ చేయడం ఎంత ఆవశ్యకమో ఒక ఉదాహరణతో చెప్పవచ్చు.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఈ 50 రోజులలో 35 హత్యలు జరిగాయని జగన్...బీ అటు ఢిల్లీ లోనూ, ఇటు తాడేపల్లి లోనూ ఆరోపించారు.

హెూమ్ మంత్రి అనిత స్పందిస్తూ, హత్య కు గురైన 35 మంది పేర్లు, పోలీస్ కంప్లైంట్స్, ఎఫ్ ఐ ఆర్ వివరాలు ఇవ్వమని అడిగారు. జగన్ డెన్ నుంచి సౌండ్ లేదు. ఆ డెన్ మౌనాన్ని టీడీపీ స్థానిక నేతలు ప్రతి నియోజక వర్గం లోనూ ప్రజల దృష్టికి తీసుకు వెళ్ళాలి.

ఈ రకంగా టీడీపీ... నియోజకవర్గ స్థాయిలో ఆ అస త్యాలు, ఆరోపణల వెంటబడితే, ఆ నోళ్లకు తాళాలు పడతాయి. ప్రజలలో చైతన్యం పెరుగుతుంది.

దీనికి తోడు ఆ డెన్ లో ముందు ముందు చాలామంది భక్తిపరులుగా మారి... శ్రీకృష్ణ జన్మస్థానానికి క్యూ కట్టే అవకాశం ఉంది.

చంద్రగిరి లో భీతావహం సృష్టించిన చెవిరెడ్డి భాస్కర రెడ్డి కుమారుడు రోహిత్ రెడ్డిని పోలీసులు బెంగళూరు లో పట్టు కుని "అక్కడికి "తీసుకు వచ్చారు.. ఈ విషయాన్నిబీ ముందు ముందు చోటు చేసుకోబోయే "ఇలాటి" అనేక ఘటనలను ఎప్పటికప్పుడు నియోజకవర్గ స్థాయిలో... ప్రజల దృష్టికి తీసుకు రావాలి. ఎందుకు తీసుకు రావలసి వచ్చిందో... వివరించి చెప్పాలి. ఇవేమీ చేయకుండా....

"మన ప్రభుత్వం వచ్చిందిలే...." అని బబ్బుంటే.... బబ్బున్నట్టే ఉంటుంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 29, జులై 2024

# విజయవాడలో ఏపిబిఎస్ఎస్ఎస్ సమావేశం

**విజయవాడ,మహానాడు:**
నగరంలోని సత్యనారాయణపురం కౌతా వారి సత్రంలో ఆదివారం ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (ఏ పి బి ఎస్ ఎస్ ఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా



నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మడకశిర కు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు వీఎస్ గురుమూర్తి ,కోశాధికారిగా కౌతా సుబ్బారావు, అర్చక పురోహిత విభాగ అధ్యక్షునిగా కాణిపాక లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా మామిళ్ళపల్లి అయ్యప్పలను ఎన్నుకున్నారు.

బ్రాహ్మణ ద్వేషులు కదిరి కృష్ణ, పైలా దాస్ లు సంస్కృతి సంప్రదాయాలు కించపరిచే లా వ్యవహరించి బ్రాహ్మణ మహిళలను అప్రదిష్ట పాలు చేస్తున్న వారిరువురు పై క్రిమినల్ కేసు లు పెట్టాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు.

కూటమి గెలుపునకు కృషి చేసిన బ్రహ్మణలకు వారి స్థాయిని బట్టి నామినేటెడ్ పదవులు కేటాయించాలని.. తొలి తెలుగు ప్రధాని, అపర చాణుక్యుడు పి వి నరసింహారావు చిత్రపటాన్ని అమరావతి అసెంబ్లీ హాలులో ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు.

బ్రాహ్మణ భవన్ నిర్మాణం కోసం అమరావతిలో 2 ఎకరాల స్థలం కేటాయించాలని, కార్పొరేషన్ పునరుద్ధరించి నిధులు కేటాయింపుతో పాటు కార్పొరేషన్ చైర్మన్ కు కేబినెట్ ర్యాంక్ కల్పించాలని,తెలుగుదేశం ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న మడకశిర కు చెందిన బి ఎస్ గురుమూర్తి కి కార్పొరేషన్ ఛైర్మెన్ పదవి కేటాయించాలని ఏకగ్రీవంగా ఆమోదించారు.

సమావేశంలో నాయకులు సిఏపి రానుజాచారి, రాంభద్రుదు, పీఠంపాటి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

---

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో

# పంట కాలువ అభివృద్ధి

- గత మూడేళ్లుగా పూడికతీతకు నోచుకోని కాలువ
- రైతుల విజ్ఞప్తితో పూడిక తీయించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్
- 2,500 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం

**చల్లపల్లి,మహానాడు:**
అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచనల మేరకు రైతులకు సాగునీరు సక్రమంగా సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ డీఈఈ రావెళ్ల రవికిరణ్ తెలిపారు. ఆదివారం చల్లపల్లి మండలం వక్కలగడ్డలో ఐదో నెంబర్ యార్లగడ్డ బ్రాంచ్ ఛానల్ పంట కాలువలో మట్టి పూడికతీత పనులు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు.

ఐదో నెంబర్ యార్లగడ్డ బ్రాంచ్ ఛానల్ పంట కాలువను గత మూడేళ్లుగా పూడిక తీయకపోవటంతో 2,500 ఎకరాల ఆయకట్టు కలిగిన ప్రధాన పంట కాలువ పంట బోదులా మారి పోయింది. ఈ సమస్యను ఆయకట్టు రైతులు ఇటీవల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సూచనల ప్రకారం ఇరిగేషన్ శాఖ డీఈఈ రవికిరణ్ పర్య వేక్షణలో ఐదో నెంబర్ యార్లగడ్డ బ్రాంచ్ ఛానల్ పూడికతీత పనులు చేపట్టారు.

తమ పంట కాలువ అభివృద్ధి చెందటంతో రైతులు హర్షం



వ్యక్తం చేశారు. తమ సాగునీటి సమస్య పరిష్కారం చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు, ఇరిగేషన్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

---

# సివిల్స్ కోచింగ్ విద్యార్థిని మృతిపై కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి

- మృతురాలు తండ్రికి కేంద్రమంత్రి ఫోన్‌లో పరామర్శ

**ఢిల్లీ,మహానాడు:**
రాజేంద్రనగర్‌లోని ఓ సివిల్స్ కోచింగ్ సెంటర్‌లో వరదల కారణంగా సికింద్రాబాద్‌కు చెందిన తానియా సోని అనే 25 ఏళ్ల యువతి మృతిచెందిన ఘటనపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

తానియా సోని తండ్రి విజయ్ కుమార్‌ను కిషన్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. భౌతికకాయం వీలైనంత త్వరగా కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు సంపూర్ణంగా సహకరిస్తామని తెలియ జేశారు. ఢిల్లీ పోలీసులు, ఇతర అధికారులతో మాట్లాడి.. పెండింగ్లో ఉన్న అన్ని ఫార్మాలిటీస్ ను త్వరగా పూర్తిచేయడంలో చొరవతీసుకోవాలని ఢిల్లీలోని తన కార్యాలయాన్ని కిషన్ రెడ్డి ఆదేశించారు.

---

# శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు
- కార్గిల్ విజయ రజతోత్సవ ప్రదర్శన ముగింపు

**గుంటూరు, మహానాడు:**
శాంతి సాధించడం ద్వారానే సుస్థిర అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు కెఎస్ లక్ష్మణరావు అన్నారు. గుంటూరులో జరిగిన కార్గిల్ విజయ రజతోత్సవ చిత్ర ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ఆయన వివిధ కళాశాలల విద్యార్థులతో మాట్లాడారు. పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల చిత్ర ప్రదర్శన నిర్వహించింది. ముగింపు సమావేశంలో, అమరవీరులైన జవాన్లకు, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వారికి కేఎస్ లక్ష్మణరావు నివాళులర్పించారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మొదటి, రెండు పంచ యుద్ధాలు మొదలుకుని నడుస్తున్న ఇజ్రాయెల్-పాలస్తీనా మరియు రష్యా-ఉక్రెయిన్ యుద్ధాల వరకు మూలకారణానికి పరిష్కారం లేకుండా అపారమైన విధ్వంసం, మానవ నష్టం జరుగుతున్నాయన్నారు. దేశాలు యుద్ధాల కంటే చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ది హిందూ నేషనల్ దినపత్రిక సీనియర్ కరస్పాండెంట్ ఎం సాంబశివరావు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో పాలుపంచుకోవడంలో విద్యార్థులు తమ పాత్రను గుర్తుంచుకో వాలని పిలుపునిచ్చారు. భారత్ సూపర్ పవర్‌గా ఎదుగుతున్న నేపథ్యంలో పొరుగుదేశాలు ఎలాంటి దుస్సాహసానికి దిగడానికి ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నాయని అన్నారు. అనంతరం డైరెక్టర్ పి రత్నాకర్ వివరించారు. ప్రెస్ ఇన్ఫర్మేషన్




బ్యూరో డైరెక్టర్ డాక్టర్ జిడి హల్లెకెరి, సిబిసి సీనియర్ ఎఓ శ్రీదేవి నాయర్ ప్రసంగించారు.

పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లి దండ్రులను అభినందించారు.

కార్గిల్ విజయ దివస్ అంశంపై వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల, జేకేసీ కళాశాల, హిందూ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు అతిథులు బహుమతులు అందజేశారు.

---



హైదరాబాద్ శివారుల్లో అద్భుత నగర నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.
కాలుష్య రహితంగా, కర్బన ఉద్గారాల రహితంగా ప్రతిపాదిత 'నెట్ జీరో సిటీ' స్థలాన్ని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పరిశీలించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో నెట్ జీరో సిటీని సందర్శించారు. దానిపై రూపొందించిన ప్రణాళికలను పరిశీలించి చేయాల్సిన మార్పుచేర్పులపై అధికారులకు సూచనలిచ్చారు.

---

# ఏపీలోనే వ్యవసాయ ఖర్చు ఎక్కువ

- ఒక్కో రైతు కుటుంబం పై సగటు అప్పు 2.45 లక్షలు
- భారత్‌లో 11 వేల మంది రైతులు ఆత్మహత్య చేసు కుని చనిపోతే అందులో 915 మంది ఏపీ వారే
- వై.సి.పి ప్రభుత్వం ఆపిన రైతు రుణమాఫీ రెండు విడతల బకాయిలను విడుదల చేయాలి
- రైతుల సమస్యలు, వ్యవసాయ విధానంపై శ్వేతపత్రం విడుదల చేయాలి





**(వి.ఎల్.ప్రసాద్)**
కేంద్రం నుండి రాష్ట్రాల వరకూ సంక్షేమ పథకాలకు వెచ్చించే డబ్బు తమ సొంత జేబు నుండో, పార్టీ నుండో ఇస్తున్నట్లు అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ఏదైనా కొత్త పథకం ప్రవేశ పెడితే, తమకే పేటెంట్ దక్కాలనే ఆతృతను ప్రదర్శిస్తు న్నాయి. ఒకరు ప్రవేశపెట్టిన పథకాన్ని మార్పులు చేయడమో , తీసివేయడమో చేస్తున్నాయి కొన్ని పార్టీలు.

అలా గత టి.డి.పి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వందలాది సంక్షేమ పథకాలను అటకెక్కించిన వై.సి.పి ప్రభుత్వం, కేంద్రం నుంచి లభించే పథకాలను కూడా నిలుపుదల చేసింది. దీనిలో ప్రతీకారమే కనిపిస్తోంది తప్ప, ప్రజలకు మేలు ఏ కోశానా కనిపించ లేదు. రైతు ప్రభుత్వం అని దప్పాలు కొట్టుకున్న వై.సి.పి ప్రభుత్వం.. కేంద్రం ఇచ్చే నిధులను ఎలా మురగ బెట్టిందో చూస్తే, అది ప్రజా ప్రభుత్వమా ? ప్రజా కంటక ప్రభుత్వమో తెలుస్తుంది.

కాపిటల్ ఇన్వెస్టిమెంట్ స్కీమ్ కింద 2023-24 రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ లేదు. కారణం 2022-23 లో ఈ స్కీమ్ కింద 6,105 కోట్లు విడుదలయితే వాడిన వివరాలు అందించక పోవడంతో, ఆ జాబితా నుండి ఎ.పి.ని తొలగిం చింది కేంద్ర ప్రభుత్వం. రైతులకు గిట్టు బాటు ధరలు లభించాలనే ఉద్దేశ్యంతో ఈ - నామ్ అనే జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానాన్ని 2016 లో తీసుకు వచ్చింది. ఈ పథకం అమలులో ఉన్న విషయాన్ని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తెలియజేయక పోవడం వల్ల ఎ.పి రైతాంగం నష్టపోతోంది.

ఫసల్ బీమా యోజన పోర్టల్ అనే పథకం కూడా కేంద్రం అమలులోకి తీసుకువచ్చింది. దీనికింద ఖరీఫ్ పంటల బీమా కోసం రైతుల పంటల వివరాలు రాష్ట్ర ప్రభుత్వం నమోదు చేస్తుంది. 2023 సం.రం 60 లక్షల మంది రైతుల వివరాలు ఈ- క్రాప్ కింద 93 లక్షల ఎకరాల్లో వేసిన పంటల వివరాలు నమోదు చేశారు గానీ, కేంద్ర ప్రభుత్వ బీమా పోర్టల్ పథకంలో వీరిని నమోదు చేయలేదు. దాని వల్ల తుపాను వల్ల నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు ?

ఈ క్రాప్ లో నమోదును ఫసల్ భీమా పోర్టల్ లో వై.సి.పి ప్రభుత్వం ఎందుకు నమోదు చేయలేదు ? దీనికి ఎవరు బాధ్యులు ? 3.7 లక్షల ఎకరాల్లో కోతకు వచ్చిన వరి పైరు 31.5 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటలు దెబ్బతిని 1 లక్షమంది రైతులు నిరాశ్రయు లయ్యారు.

ఎ.పి లో షుమారుగా ప్రతి సం. నవంబర్ - డిసెంబర్ నెలల్లో తుఫానులు వస్తున్నాయి. దీనిని తప్పించు కోవాలంటే పంట నాట్లను ముందుకు జరిపి, జూన్ లోనే నాట్లు పూర్తి అయ్యేటట్లు చేయగలగాలి. దీనికి చంద్రబాబు పట్టిసీమ ద్వారా ముందుగా నీటిని విడుదల చేయించి, నాట్లను ముందుకు జరిపించగలిగాడు. రివర్స్ టెండరింగ్‌ని అనుసరించిన వై.సి.పి ప్రభుత్వం, పట్టిసీమ ద్వారా నీటిని ఇస్తే చంద్రబాబుకు పేరు వస్తుందని.. దాన్ని సరైన సమయంలో వాడుకోక పోవడం వల్ల, ఒక్క పదిరోజులు సమయం తేడాతో రైతులు పంట నష్టపోవల్సి వచ్చింది.

2019 అక్టోబర్ వరదల వల్ల , 2020 నవంబర్ తుఫాను వల్ల, 2021లో వేరు వేరు చోట్ల 17 లక్షల ఎకరాల్లో , 2022 లో తక్కువగా 4 లక్షల ఎకరాల్లో, 2023 నవంబర్‌లో తుఫాను తాకిడికి పంటలు గురయ్యాయి. 2023 సం. ఖరీఫ్ ప్రారం భంలో అతి వర్షాల వల్ల మునకతో, రైతు నాట్లు దెబ్బతినగా మరలా నాట్లు వేసుకుని కొంత మేర రైతునష్ట పోయాడు. ఆ తర్వాత వర్షాలు లేకుండా పోయాయి.

నవంబర్‌లో మిగ్ జాం తుఫానును ఒక నెల ముందుగానే కేంద్ర హెచ్చరిక కచ్చితత్వంతో లెక్కించి చెప్పాయి. కానీ ప్రభుత్వం శ్రద్ధ చూపలేదు . సిఎసిపి అంటే ధరల కమిషన్ లెక్కల ప్రకారం.. భారత్ లో కెల్లా అన్ని రాష్ట్రాల తో పోల్చితే ఎ.పి లోనే వ్యవసాయ ఖర్చు అధికం అని చెప్పింది. ఎ.పి లో తొంబై శాతం పైగా రైతులు రుణాలు తీసుకునే వ్యవసాయం చేస్తారు. ఒక్కో రైతు కుటుంబంపై సగటు అప్పు 2.45 లక్షలు ఉంది.

గత టి.డి.పి ప్రభుత్వం సబ్సిడీ కింద 23 వేల ట్రాక్టర్లు రైతులకు అందిస్తే వై.సి.పి ప్రభుత్వం 6 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంది. ఇన్‌పుట్ సబ్సిడీ గా 3,750 కోట్లు అందించగా, ఈ ప్రభుత్వం 1950 కోట్లు మాత్రమే అందిం చింది. సూక్ష్మ సేద్యానికి నూరుశాతం సబ్సిడీ కింద గత ప్రభుత్వం 1250 కోట్లు 10 లక్షల ఎకరాలకు అందించగా , వై.సి.పి ప్రభుత్వం 2 లక్షల ఎకరాలకు మాత్రమే అందించి చేతులు దులుపుకుంది.

అలాగే ధరల స్థిరీకరణ నిధి గత ప్రభుత్వం 3,556 కోట్లతో ఏర్పాటు చేయగా వై.సి.పి ప్రభుత్వం ఆ నిధే లేకుండా చేసింది. అమ్మా పెట్టదు , అడుక్కోనివ్వదు అన్న విధంగా .. తమ ప్రభుత్వం పెట్ట లేక పోయినా , కేంద్రం అందించే సాయాన్ని కూడా మురగ బెట్టడం దివాళాకోరు తనాన్ని , సైకో మనస్తత్వాన్ని సూచిస్తోందని రైతు నాయకులు వాపోతున్నారు.

గత సం. భారత్ లో 11 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకుని చనిపోతే, అందులో 915 మంది ఎ.పి వారే. ఇందులో రైతులు 300 మంది కాగా కౌలు రైతులు 600 మంది. ఈసారైనా కొత్తగా అధికారం లోకి వచ్చిన టి.డి.పి ప్రభుత్వం రైతుల వెతల పై శ్వేతపత్రం విడుదల చేసి, సబ్సిడీలు సకాలంలో అందే విధంగాను, ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి.

పంటల బీమాను కచ్చితత్వంతో అమలు చేయాలి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానించాలి. ఎరు వులు - పురుగు మందుల ధరలను నియంత్రించాలి. ధాన్యం డబ్బును మూడు వారాల్లో విధిగా రైతుల ఖాతాలకు జమ చేయాలి.

గతంలో వై.సి.పి ప్రభుత్వం ఆపిన రైతు రుణమాఫీ రెండు విడతల బకాయిలను విడుదల చేయాలని కోరుతున్నారు.

---

# రెండోసారి శాసనసభ్యునిగా ఎన్నిక మరింత బాధ్యత పెంచింది

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
- గుంటూరులో వైవి రావు మిత్రమండలి ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం

**గుంటూరు,మహానాడు:**
మైలవరం నియోజకవర్గం నుంచి రెండోసారి శాసన సభ్యునిగా ఎన్నికవ్వడం తనకు మరింత బాధ్యత పెంచిందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

గుంటూరులో వి కన్వెన్షన్ హాల్లో వైవి రావు మిత్రమండలి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గారికి, ఆయన సతీమణి శిరీషకి, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావుకి, వారి కుటుంబ సభ్యులకు ఆదివారం ఆత్మీయ సత్కారం నిర్వహించారు. తొలుత అన్న దివంగత ఎన్టీఆర్ ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, పూల బొకేలను అందజేసి ఘనంగా సత్కరించారు. వేద పండితుల మంత్రోచ్చా రణల నడుమ ఆత్మీయ సత్కారం కన్నులపండువగా జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు. అలానే పార్టీ మారేందుకు గల కారణాలు వెల్లడించారు. తనకు తెలుగుదేశం పార్టీలో మరోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ఆశీస్సులు అందజేసిన సీఎం చంద్రబాబు నాయుడుకి, మంత్రి లోకేష్ బాబుకి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

గుంటూరులో చిన్ననాటి బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. తనకు రాజకీయంగా, ఇతరత్రా విషయాలలో మార్గదర్శకులుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.



40 ఏళ్ల సుదీర్ఘ కాలంలో తెలుగు వారి ఆత్మగౌరవం కోసం నిలిచిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని అన్నారు. పేద లకు కూడు, గుడ్డ, నీడ అనే నినాదంతో అన్న ఎన్టీఆర్ ఆనాడు తెలుగుదేశం పార్టీని స్థాపించి, పేదల సంక్షేమానికి పునాదులు వేశారన్నారు. ఆనాడు సీఎం ఎన్టీఆర్‌తో కలసి పనిచేసే అవకాశం తన తండ్రి వసంత నాగేశ్వరరావుకి దక్కిందని, నేడు సీఎం చంద్ర బాబునాయుడు నాయకత్వంలో పనిచేసే అవకాశం తనకు దక్కిందన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండటమే తన సిద్ధాంతమన్నారు.

తనను ఎంతో గౌరవించి రెండో పర్యాయం ఎమ్మెల్యే గెలిపించి గౌరవించిన వారందరికీ తన వల్ల ఎప్పటికైనా తల ఎత్తుకుని తిరిగే పరిస్థితి ఉంటుంది తప్పితే తల దించుకునే పరిస్థితి ఎప్పటికీ మాత్రం రాదని మాటిచ్చారు.

తనను ఎంతో అభిమానించి ఘనంగా సత్కరించిన వైవి రావు మిత్రమండలి సభ్యులకు, ఆత్మీయులకు, ఆత్మ బంధు వులకు, తనకు ఎన్నికల్లో అఖండ విజయం చేకూర్చేందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కష్టపడిన వారందరికీ ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ముందుగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్‌కి ఘనస్వాగతం లభిం చింది. గుంటూరు జిల్లాలోని ఆత్మీయులతో పాటు మైలవరం నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, పాల్గొన్నారు.

7

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 29, జులై 2024

## మత్స్యకారులకు చిక్కిన 1500 కిలోల భారీ చేప



మచిలీపట్నం,మహానాడు:

కృష్ణా జిల్లా మచిలీపట్నం గిలకలదిండి వద్ద సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు 1500 కిలోల టేకు చేప చిక్కింది. క్రేన్ సాయంతో దీన్ని బయటకు తీశారు.




చెన్నైకు చెందిన వ్యాపారులు ఈ టేకు చేపను కొనుగోలు చేశారు. భారీ చేప చిక్కడంతో చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు.

## కృష్ణ బావమరిది ఉప్పలపాటి సూర్యనారాయణ బాబు హఠాన్మరణం

- ఎన్.టి.ఆర్.పై పోటీచేసి ఓటమి

హైదరాబాద్,మహానాడు:



ప్రముఖ సినీ నిర్మాత, సూపర్ స్టార్ కృష్ణ బావమరిది ఉప్పలపాటి సూర్య నారాయణ బాబు (74) ఆదివారం సాయంత్రం అపోలో హాస్పిటల్‌లో గుండె పోటుకు చికిత్స పొందుతూ మరణిం చారు. వీరిది కృష్ణా జిల్లా, పామర్రు మండలం రిమ్మనపూడి గ్రామం. కృష్ణ రెండవ సోదరైన లక్ష్మీ తులసి తో వివాహం జరిగింది. ఈ దంపతులకు కుమారుడు , కుమార్తె ఉన్నారు.

పద్మావతి ఫిలిమ్స్ క్రింద 21 చిత్రాలను నిర్మించారు. 1985లో కృష్ణా జిల్లా గుడివాడ నియోజక వర్గం నుండి టి.డి.పి అధినేత ఎన్.టి.ఆర్ పై పోటీచేసి ఓటమి చెందారు. తరువాత 15 సం.ల క్రితం నారా చంద్రబాబు వద్ద, వడ్డే శోభనాద్రీశ్వర రావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇటీవల గుంటూరు టి.డి.పి లోక్ సభ అభ్యర్థి పెమ్మసాని విజయం కోసం కృషి చేశారు.

## ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీ

పాట్నా,మహానాడు:



ప్రముఖ ఎన్నికల విశ్లేషకుడు ప్రశాంత్ కిశోర్ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం చేపడుతోన్న 'జన్ సురాజ్' యాత్రను రాజకీయ పార్టీగా మలచ నున్నట్లు తెలిపారు. అక్టోబరు 2న గాంధీ జయంతి రోజు ప్రారంభించనున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది బీహార్ శాసనసభ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేస్తామని వెల్లడించారు.

## ఒలింపిక్ విలేజ్‌లో రామ్‌చరణ్, పీవీ సింధు సందడి

పారిస్‌లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు సందడి చేశారు. వారిద్దరూ కలిసి ఒలింపిక్ విలేజ్ లో సరదాగా నడుస్తున్న






వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా సింధు ఇప్పటికే సింగిల్స్‌లో తొలి విజయం నమోదు చేశారు. తర్వాతి పోరుకు సన్నద్ధమవు తున్నారు. ఒలింపిక్ గేమ్స్ వీక్షించేందుకు చిరంజీవి, సురేఖ, రామ్ చరణ్, ఉపాసన ఫ్రాన్స్ వెళ్లిన విషయం తెలిసిందే.

## గుంటూరులో నాకా బంది

### 286 వాహనాల సీజ్

గుంటూరు, మహానాడు:

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు గుంటూరు పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో "నాకా బంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



అడిషనల్ ఎస్పిలు, డిఎస్పిలు , సిఐలు, ఎస్ఐలు మరియు 155 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడపడం, బైక్ రేసింగ్, సరియైన పత్రాలు లేని వాహనాలను, ఈవ్ టీజింగ్, త్రిబుల్ డ్రైవింగ్, పబ్లిక్ కి ఇబ్బంది కలిగించే వాహనాలను సీజ్ చేశారు. 286 వాహనాలను సీజ్ చేయడంతో పాటు, 98 వాహనాలకు రూ.5,26,900/- చలనా విధించారు. తాగి వాహనాలు నడిపిన వారి 12 వాహనాలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఏపీకి 15వేల కోట్ల బడ్జెట్ హర్షణీయం

- మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, మహానాడు:

ఏపీకి 15వేల కోట్ల రూపాయల బడ్జెట్‌లో కేటా యించడం హర్షణీయమని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులపై పత్రికా విలేఖరుల సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఏపీకి జరిగిన న్యాయం చాలా సంతోషాన్ని కలిగి స్తుంది. గత 5 సం.లుగా కేంద్రం నిధులు ఎలా వుంటాయో తెలియని దుస్థితి నెలకొంది. కానీ కూటమి అధికారంలోకి రాగానే అమరావతికి 15వేల కోట్లు, రైల్వే బడ్జెట్ కు నిధులు కేటాయించారు. భారత దేశంలో జిడిపి రేటు కూటమి అధికారంలోకి రాగానే పెరగిందన్నారు.

4 కోట్ల మంది నిరుద్యోగ యువతకు స్కిల్ డెవల ప్మెంట్ పేరుతో ఉద్యోగ అవకాశాలు. 100 కోట్లు వ్యాపారాలు చేయడానికి, ఇండస్ట్రియల్ కారిడార్, గ్రామస్థాయిలో 25వేల గ్రామాలకు రోడ్ల నిర్మాణం.




సోలార్ సబ్సిడీ 1కోటి మందికి అవకాశం కల్పించడం రాబోయే రోజుల్లో 2 కోట్ల రూరల్,1కోటి అర్బన్ పరిధిలో ఇళ్ల నిర్మాణం జరగనుందన్నారు. రైతన్నలకు కావలసిన నూతన వంగడాలు తయారిపై దృష్టి సారిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టును కావలసిన నిధులు మంజూరు, 2500 కోట్లతో రైల్వే ప్రాజెక్ట్... 15వేల కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం. దాదాపుగా 80 వేల కోట్ల నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు.

రానున్న రోజుల్లో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర మీడియా ఇంచార్జ్ పాతూరి నాగభూషణం, గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్, తాళ్ల వెంకటేష్ యాదవ్, టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# సిగ్గు.. సిగ్గు చేటు!

- ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతావా?
- అసెంబ్లీకి వెళ్లనివాళ్లు రాజీనామా చేయాలి
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

అమరావతి, మహానాడు:

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతా అనడం సిగ్గు.. సిగ్గు చేటు అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఇది జగన్ అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.

ఈ సందర్భంగా షర్మిలా రెడ్డి మాట్లాడుతూ.. ఇంతకుమించిన పిరికితనం, చేతకానితనం, అహంకారం ఎక్కడా కనపడవు, వినపడవు. మోసం చేయడం మీకు కొత్తేమీ కాదు, కానీ మిమ్మల్ని ఎన్నుకుని, అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లిం దన్నారు. అసెంబ్లీకి పోకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దివాళాకోరుతనం. ఎమ్మెల్యేగా గెలిచింది చట్టసభల్లో ప్రజల గొంతుక వినిపించ డానికి కాదా! లేక మీడియా ముందు సొంత డబ్బా కొట్టుకోవడానికా? ఐదేళ్ల పాలన అంతా అవినీతి, దోపిడీ అని... రాష్ట్రాన్ని మీరు అప్పుల కుప్ప చేసి పెట్టారన్నారు.

### వెంటనే రాజీనామా చేయండి!

నిండు సభలో అధికార పక్షం శ్వేతపత్రాలు విడుదల చేస్తుంటే తాపీగా ప్యాలెస్‌లో కూర్చుని



మీడియా మీట్‌లు పెట్టడానికి కాదు ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేను చేసింది. గత మీ పాలనపై విమర్శలకు, అసెంబ్లీలో ఆన్ రికార్డు సమాధానం ఇచ్చుకునే బాధ్యత మీది కాదా..? ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పక్షాన్ని ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో ప్రశ్నించే బాధ్యత మీది కాదా? అసెంబ్లీకి పోనని చెప్పే మీరు, ప్రతిపక్ష హోదాకే కాదు, ఎమ్మెల్యే హోదాకు కూడా అర్హులు కారు. వెంటనే రాజీనామా చేయండి అని డిమాండ్ చేశారు.

బడికి పోను అనే పిల్లోడికి టీసీ ఇచ్చి ఇంటికి పంపిస్తారు. ఆఫీసుకు పోననే పనిదొంగను వెంటనే పనిలోంచి పీకేస్తారు. ప్రజాతీర్పును గౌర వించకుండా, అసెంబ్లీకి పోను అంటూ గౌరవ సభను అవమానించిన వాళ్లకు ఎమ్మెల్యేగా ఉండే అర్హత లేదు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పోనప్పుడు మీరు ఆఫ్రికా అడవులకు పోతారో, అంటార్కి టికా మంచులోకే పోతారో మీ ఇష్టం. అసెంబ్లీకి పోని జగన్ అండ్ కో తక్షణం మీ ఎమ్మెల్యే పద వులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- రాష్ట్ర తెలుగు జర్నలిస్టు ఫోరం సమావేశంలో ప్రత్తిపాటి

విజయవాడ, మహానాడు:

జర్నలిస్టుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్య క్షులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. విజయవాడ పట్టణంలో ఎస్ఎన్ఆర్ ట్విలైట్ హోటల్లో తెలుగు జర్నలిస్టు ఫోరం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సమాజంలో జర్న లిస్ట్ పాత్ర ఎంతో ముఖ్యమైనది, జగన్ చేసే ప్రతి అరాచకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కూటమి అధికారంలోకి రావడానికి ఎంతో దోహదపడ్డారన్నారు. జగన్ ప్రభుత్వంలో జర్నలిస్టులు ఎంతో ఇబ్బంది పడ్డారు. మీ సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తోడ్పడతానని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం, రాజ్ న్యూస్ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్ , పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సింహవాహిని మహంకాళి తల్లీ.... చల్లగా చూడు!

- బోనాల పండుగ భూమి పుత్రుల పండుగ
- బోనాల ఉత్సవాల కోసం 20 కోట్లు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, మహానాడు:

సింహవాహిని మహంకాళి తల్లీ... చల్లగా చూడు.. హైదరాబాదు నగరంతో పాటు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా దీవించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి వేడుకున్నారు. బోనాల పండుగ అనేది భూమి పుత్రులు జరుపుకునే పండుగ. అందుకని ఈ పండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. లాల్ దర్వాజా బోనాల ఉత్స వాల్లో పాల్గొన్న అనంతరం భక్తులను ఉద్దేశించి భట్టి విక్రమార్క మాట్లాడారు. దుష్టశక్తుల గాలీ, దుమారం నగరంపై, నగరంలో ఉన్న కుటుంబాలపై పడకుండా







మమ్మల్ని కాపాడు శ్రీ మహంకాళి తల్లీ అని వేడు కుంటూ నిర్వహించే గొప్ప పండుగ అన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... హైదరాబాద్ నగరంలో బోనాల పండుగ విజయ వంతం కోసం ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. నగరంలోని అన్ని దేవాలయా లకు సమృద్ధిగా నిధులు ఇచ్చి బోనాలు ఉత్సవాలను ప్రభుత్వం తరఫున ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం 20 కోట్ల రూపాయలను విడుదల చేసింది. హైదరాబాద్ నగర అభివృద్ధికి పటిష్టమైన పునాదులు వేయడానికి ముందుచూపు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో పది వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.


ఇప్పుడున్న హైదరాబాద్ అభివృద్ధి అంతా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే జరిగింది. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపుతో వేసిన పునాదుల వల్లే హైదరాబాదులో ఎకో సిస్టం డెవలప్మెంట్ అయ్యిం దన్నారు. హైదరాబాదులో ఇప్పుడున్న ఈసీఐఎల్, బిహెచ్ఇఎల్, బిడిఎల్, డిఆర్డిఓ తదితర సంస్థలు రావడానికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పునాదులు వేయడం వల్లే అనేక ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకొని ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు.

హైదరాబాద్ నగరంలో పటిష్టమైన శాంతిభద్ర తలు నెలకొల్పడానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సేఫ్టీ నగరంగా హైదరా బాదును మార్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది. భయాందోళన లేకుండా హైదరాబాదు నగ రంలో ప్రశాంతంగా జీవించవచ్చన్న నమ్మకం, ధైర్యాన్ని కాంగ్రెస్ పాలన ప్రజలకు అందిస్తోందన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | సోమవారం 29, జులై 2024

## ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే జీవీ దంపతులు

**వినుకొండ, మహానాడు:**
గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక ఎన్ఎస్పీ కాలనీలో వేంచేసియున్న శ్రీ సమర్థ సద్గురు సాయిబాబా మందిరంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని వారు స్వామి వారిని ప్రార్థించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.





రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్, కమిషనర్ మైలవరపు కృష్ణతేజ పిఠాపురం నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆదివారం పిఠాపురం ఎంపీడీవో కార్యాలయంలో డీఆర్డీఏ, పంచాయతీ, జిల్లా పరిషత్తు, డ్వామా ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత మైలవరపు కృష్ణతేజ అధికారులతో కలిసి ఎంపీడీవో కార్యాలయంలో మొక్కను నాటారు.



అంబర్‌పేట దేవాలయంలో పూజలు చేసి ఆశీర్వాదం తీసుకుంటున్న కేంద్ర బొగ్గు మరియు గనులు శాఖా మంత్రి జి.కిషన్ రెడ్డి

## లావు రత్తయ్యకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే


**గుంటూరు, మహానాడు:**
విద్యారంగంలో నిరంతర శ్రామికుడిగా, కర్షకుడిగా ముందుకు సాగుతున్న ప్రముఖ విద్యావేత్త విజ్ఞాన్ సంస్థల అధినేత "శ్రీ లావు రత్తయ్య" జన్మదినం



సందర్భంగా వినుకొండ మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు "జన్మ దిన శుభాకాంక్షలు" తెలిపారు.

## ఢిల్లీలో ముగ్గురు సివిల్స్ అభ్యర్థులు మృతి

**న్యూఢిల్లీ, మహానాడు:**
ఢిల్లీలో కురిసిన భారీ వర్షం విషాదాన్ని నింపింది. సెంట్రల్ ఢిల్లీలోని ఓ సివిల్స్ సర్వీస్ కోచింగ్ సెంటర్లోకి భారీగా వరద నీరు వచ్చిం ది. కోచింగ్ సెంటర్ భవనం బేస్ మెంట్లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు అభ్యర్థులు మరణిం చారు. సమాచారం అందుకున్న సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది.



ముగ్గురి మృత దేహాలను వెలికి తీశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం కోచింగ్ సెంటర్ బేస్ మెంట్లో ఉన్న లైబ్రరీలో చదువుతుండగా, ఒక్కసారిగా వరద పోటెత్తినట్లు తెలుస్తోంది. పలు వురు అభ్యర్థులను తాళ్ల సాయంతో రక్షించారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఓల్డ్ రాజేందర్ నగర్లో ఉన్న ఐఏఎస్ స్టడీ సెంటర్లో ఈ ఘటన జరిగింది. వెంటనే అయిదు ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ స్థానిక పోలీసులు కలిసి చేపట్టిన సహాయకచర్యలతో ఇద్దరు మహిళా అభ్యర్థులు, ఒక యువకుని డెడ్ బాడీలను వెలికితీసినట్లు తెలిపారు. ఈ ఘటనపై 24 గంటల్లోగా నివేదిక ఇవ్వాలని ఢిల్లీ మంత్రి అతిషి ఆదేశాలు జారీ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు.

## అన్నలూ.. మీరే నాకు దిక్కు..!

- సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్‌కు మొరపెట్టుకున్న మహిళ

**మండపల్లి, మహానాడు:**
సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ అన్నలూ మీరే నాకు దిక్కు... లేకుంటే మరణమే శరణ్యమంటూ ఓ మహిళ వీడియో విడుదల చేసింది. వివరాల్లోకి వెళితే.. కొత్తపేట మండలం మండపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ తన ఆవేదనను వీడియో ద్వారా వెల్లడించింది. అందులో తనను ఒంటరి మహిళ అని చూడకుండా స్థానిక నాయకులు విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ వారికి ఉన్న ఆస్తిపాస్తులపై కన్నేసి చోటా నాయకులు స్థానికంగా ఉన్నారని ఇద్దరు ఆడపిల్లలతో జీవనం కొనసాగిస్తున్న నన్ను చిత్రహింసలకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.

గత కొన్నాళ్ల కిందట చిన్న అమ్మాయిపై అఘాయిత్యానికి పాల్పడిన నాయకులు మళ్లీ తన కుటుంబాన్ని వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిపింది.





ఫోక్సో కేసులో రాజీకి రమ్మని ఇబ్బంది పెడుతున్నట్లు బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమెకు, ఆమె కుటుంబానికి ఆ నాయకుల నుంచి ప్రాణహాని ఉందని, చనిపోవడం తప్ప వేరే మార్గం లేదంటూ కన్నీరుమున్నీరవుతున్నారు. తన కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయం చేస్తారని ఎదురుచూస్తున్నానంటూ బాధిత బ్రాహ్మణ మహిళ వాపోయింది.

## పేదల ఆకలి తీర్చినపుడే అసలైన సంతృప్తి

- అన్న క్యాంటీన్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట, మహానాడు:**
పేదల ఆకలి తీర్చినపుడే రాజకీయ నాయకునిగా అసలైన సంతృప్తి కలుగుతుందని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. అదే సమయంలో పట్టణంలో ప్రారంభం కానున్న మిగిలిన అన్న క్యాంటీన్ల పనుల్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. గతంలో పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అన్న



క్యాంటీన్లు ప్రారంభించామని, కేవలం రూ.15 కే మూడు పూటలా కడుపు నిండా అన్నం పెట్టామన్నారు. కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కక్ష పూరితంగా అన్న క్యాంటీన్లు రద్దు చేశారన్నారు. మరోవైపు అన్న క్యాంటీన్ భవనాలను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారని ఎద్దేవా చేశారు.

పేదలకు అన్నం పెట్టడంపై కూడా కక్ష చూపించిన ఏకైక వ్యక్తిగా జగన్ రెడ్డి రికార్డులు క్రియేట్ చేశారన్నారు. కూలి కోసం పట్టణాలకు వచ్చిన పేదలకు కేవలం రూ.15కి కడుపు నింపడాన్ని కూడా కొందరు వైసీపీ నేతలు హేళన చేయడం వారి దుర్మార్గానికి నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం పేదలకు ఎప్పుడూ అండగా నిలుస్తుందని అన్న క్యాంటీన్ల ప్రారంభంతో మరోసారి నిరూపించబోతున్నామని ఎమ్మెల్యే డా.చదలవాడ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సంజీవ్ రావు,మోహన్ రావు, సాంబయ్య, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ రంగంలో ముందున్నారంటే అది బాబు చలవే

- వి.ఆర్.కె ట్రస్ట్ ఆధ్వర్యంలో 275 సైకిళ్ళ పంపిణీ
- మాజీమంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

**వేమూరు, మహానాడు:**
అన్ని దేశాల్లో తెలుగు ప్రజలు ఐటీ రంగంలో ముందున్నారంటే అది చంద్రబాబు నాయుడు గతంలో వేసిన పునాదులేనని మాజీమంత్రి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. కొల్లూరు మండలం జువ్వలపాలెంలో వి.ఆర్.కె ట్రస్ట్ తరఫున స్కూల్ పిల్లలకు 275 సైకిళ్ళు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

తొమ్మిది సంవత్సరాలుగా పార్టీలకతీతంగా వి.ఆర్.కె ట్రస్ట్ తరఫున వేములపల్లి రవికిరణ్ సేవలదించాన్నారు. దేశంలోనే ప్రముఖ కాంట్రాక్టర్లలో రవికిరణ్ ఒకరు. పుట్టిన గ్రామాన్ని మర్చిపోకుండా ప్రతి ఆదివారం వచ్చి తన స్నేహితుల ద్వారా గ్రామంలోని మంచి చెడ్డలు తెలుసుకుని భట్టిప్రోలు మండలంలోని చాలా గ్రామాలకు సహాయం చేయడం అభినందనీయ



మన్నారు. శ్రీమంతుడు సినిమాలో చూసాం కానీ సినిమా మూడు గంటలు అయిపోతుంది. ఎవరు చేసేదేమీ ఉండదు కానీ ఈయన నిజమైన శ్రీమంతుడు. నిజంగా సొంత గ్రామానికే కాకుండా మండలంలో ఎవరికి సహాయం కావాలన్నా చేస్తున్నారన్నారు. ఇలాంటి వ్యక్తి ఇంకా ఎదగాలని ఇలాంటి వ్యక్తులు ఎదిగితే ఇంకా ఎక్కువ మందికి సహాయం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. మంచి మనసుతో విద్యార్థులకు సైకిళ అందించిన వేములపల్లి రవికిరణ్ ను అభినందించారు.

గతంలో చంద్రబాబు నాయుడు కూడా 20 సంవత్సరాల ముందు విజన్ పెట్టుకున్నాడు కాబట్టే ఇప్పటికీ గవర్నమెంట్లు మారినా ఆయన ప్రవేశపెట్టిన అభివృద్ధి పైన వచ్చే ఆదాయంతో ప్రభుత్వాలు నిలబడ్డాయన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని నిర్వీర్యం చేసింది. అందుకే రాష్ట్ర ప్రజలు గత ప్రభుత్వాన్ని గద్దె దింపి ఎన్డీఏ కూటమికి 164 సీట్లు ఇచ్చారన్నారు. నారా లోకేష్ రథసారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలోకి వెళుతుందన్నారు.

వేములపల్లి రవికిరణ్ మాట్లాడుతూ.. ఆదివారం ఇంటికి వచ్చినప్పుడు నలుగురు పిల్లలు సైకిల్ కావాలని అడిగారన్నారు అది చూసి ఇలా ఎంతమంది పిల్లలు ఇబ్బంది పడుతున్నారో ఎంక్వయిరీ చేయించమన్నాను. అందరూ స్కూల్‌కి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని గమనించి ఏ క్లాస్ వారికి ఆ హైట్‌లో ఆడపిల్లలకి మగ పిల్లలకి సపరేటుగా ఎవరికి కావాల్సిన విధంగా వాళ్లకి సైకిళ్ళు తయారు చేయించామన్నారు దీనికి 15 లక్షల రూపాయలు ఖర్చయిందన్నారు. పేద విద్యార్థులకు ఎంత ఖర్చు అయినా భరిస్తానని భరోసా ఇచ్చారు.





## ముంపు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

**నరసాపురం, మహానాడు:**
పశ్చిమగోదావరి జిల్లాలో గోదావరి వరద ఉధృతికి ముంపుకు గురైన లంక గ్రామాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పరిశీలించారు. ఆచంట మండలం అయోధ్య లంక మర్రిమూల గ్రామానికి పడవపై చేరుకున్నారు. నీట మునిగిన లంక గ్రామాలల్లో ద్విచక్ర వాహనం, ట్రాక్టర్ మీద ప్రయాణిస్తూ లంక ప్రజలకు భరోసానిచ్చారు. ఎస్సీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.



## విద్యాశాఖలో నూతన ఒరవడికి నాంది!

- భూకబ్జాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి
- టీడీపీ సీనియర్ నేత, డొక్కా మాణిక్య వరప్రసాద్

**గుంటూరు, మహానాడు:**
విద్యాశాఖలో అనేక పథకాల అమలుకు మంత్రి నారా లోకేష్ నూతన ఒరవడితో ముందుకెళ్తున్నారని టీడీపీ సీనియర్ నేత డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. అబ్దుల్ కలాం, డొక్కా సీతమ్మ, సర్వేపల్లి రాధాకృష్ణ పేర్లతో విద్యావిధానంలో పథకాల అమలుకు నాంది పలకడం శుభపరిణామన్నారు.

ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ... గతంలో ప్రతి విద్యా పథకంలో జగన్మోహన్ పేరుతో పెట్టి విద్యా విధానాన్ని సర్వనాశనం చేశారన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా మాచర్ల, చిత్తూరు, శ్రీకాకుళం ఏరియాలలో వైసీపీ భూకబ్జాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. గత వైసీపీ హయాంలో భూకబ్జాలపై ప్రజలు తిరగబడటం చూస్తే త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా రివర్స్ భూ కబ్జాలు పెడితే బాగుంటుందన్నారు. జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకుండా రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144